6. 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 269 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క గారి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ కు విచ్చేసి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారికి శంషాబాద్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారితో కలిసి ఘన స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 05:**



తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుకకు హాజరైన జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు హేమంత్ సోరేన్ గారికి స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు

**హైదరాబాద్ వెలుతురు మార్చి 05:**

## రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

- చివరి రోజు కావడంతో ఇద్దరూ నామినేషన్ల దాఖలు
- సిఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకతో కోలాహలం





## అర్ధరాత్రి ఆపదొస్తే.. ఖమ్మం పరుగు తీయాల్సిన
# అవస్థలు ఇక ఉండవు!

- గిరిజన బిడ్డల ప్రాణాలకు మంత్రి పొంగులేటి భరోసా..
- డిసెంబర్ కల్లా పనులు పూర్తి కావాలి కాంట్రాక్టర్‌కు ఆదేశాలు

**తిరుమలాయపాలెం వెలుతురు మార్చి 05:**

"అర్ధరాత్రి వేళ ఆపద వస్తే.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఖమ్మం పరుగు తీయాల్సిన కష్టాలు ఈ ప్రాంత గిరిజన బిడ్డలకు ఇక ఉండవు. పేదవాడి సొంత గడ్డపైనే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడమే మన ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి





## ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

- కాంగ్రెస్ నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ పోటీ
- పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయించిన ఇండిపెండెంట్

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

- కమిటీ ఛైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం

### కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్,మార్చి5 వెలుతురు:**

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా



వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు



## రాజ్యసభకు నితీశ్ నామినేషన్

- హాజరైన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

## ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు మోడీ ఫోన్

- యుద్ధంపై దౌత్యానికి పిలుపు

**న్యూఢిల్లీ,మార్చి5 వెలుతురు:**

మధ్యప్రాచ్యం సంక్షోభం వేళ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు ప్రధాని మోడీ ఫోన్



# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- మురుగు శుద్ధి కేంద్రాలపై అశ్రద్ధ
- కాంగ్రెస్‌ది విధ్వంస పాలన
- నాగోల్ సమీపంలో మూసీని పరిశీలించిన కెటిఆర్ బృందం

**హైదరాబాద్,మార్చి5 వెలుతురు:**

మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ




పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని

# దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు

- రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు
- 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు
- ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం
- కుటుంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం
- పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి
- అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు

**అమరావతి,మార్చి5 వెలుతురు:**

జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోనూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం




## అసోంలో డోనర్ ప్రాజెక్టుల
# పురోగతి భేష్

- డబుల్ ఇంజన్ సర్కార్ తో తీవ్రవాద ప్రాబల్యం పూర్తిగా తగ్గిపోయింది
- గత ఐదేళ్లలో 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిశారు
- అభివృద్ధి, మౌలిక సదుపాయాల్లోనూ పురోగతి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- నరేంద్రమోదీ ప్రభుత్వ ప్రోత్సాహంవల్లే ఇదంతా సాధ్యమైందన్న అసోం అధికారులు
- క్రైం రేట్ తగ్గడంతోపాటు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందని వెల్లడి
- గౌహతిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్
- నేడే అసోంలోని దిమాహోసావో జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించనున్న బండి సంజయ్

**అస్సోం వెలుతురు మార్చి 05:**

అస్సోం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రాయోజిత సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు వేగవంతంగా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్






**గౌహతి లోని కామాఖ్య అమ్మవారి దర్శనం చేసకొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

అభినందించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో గత ఐదేళ్లలో అస్సోంలో తీవ్రవాద ప్రాబల్యం పూర్తిగా తగ్గిందని, దాదాపు 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి అందిస్తున్న సహాయ పునరావాస కారక్రమాలపై పోలీసులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, పెట్టుబడుల వివరాలపైనా కేంద్ర మంత్రి ఆరా తీశారు. గత ఐదేళ్లలో ఒక్క చిన్న ఫిర్యాదు కూడా లేకుండా ఏకంగా 1 లక్షా 51 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి

వెలుతురు

## రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి5 వెలుతురు:**

తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌తో పాలు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరఫున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. పస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ పేరును కాంగ్రెస్ ఎంపిక చేయగా ఆయన బుధవారం సాయంత్రమే హైదరాబాద్ వచ్చారు. రెండో స్థానానికి అభ్యర్థి ఎవరనే దానిపై రాత్రి వరకు చర్చలు, సంప్రదింపుల తర్వాత వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈయనకు రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరడం, అందరితో సన్నిహిత సంబంధాలుండే నరేందర్‌రెడ్డి పేరుపై ఎవరి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకే ప్రాధాన్యం ఇచ్చింది. ఒకవేళ బీఆర్ఎస్ తన అభ్యర్థిని రంగంలోకి దింపితే రెండో స్థానానికి పోటీ అనివార్యమవుతుంది. ఆ పార్టీ పోటీలో లేకుంటే రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకుంటుంది. మొదటి స్థానానికి అభిషేక్ సింఘ్వీ ఎన్నికకు ఎలాంటి సమస్య లేదు. రెండో స్థానానికి అవసరమైన మెజార్టీ కాంగ్రెస్‌కు లేదు. ఎంఐఎంపై ఆధారపడాల్సి ఉంటుంది. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. అయితే ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది.

## ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

**హైదరాబాద్,మార్చి5 వెలుతురు:**

రాజ్యసభ ఎన్నికల నామినేషన్ పక్రియ గురువారం ముగిసింది. నామినేషన్లు ముగ్గురు వేసినా, ఇండిపెండెంట్‌గా వేసిన సాయి అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయాల్సి ఉన్నా, అతను కేవలం నామినేషన్ వేశారు. దీంతో స్క్రూటినీలో చెల్లుబాటు కాదు. ఈ కారణంగా ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు తన సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు చేయించుకున్నారు.

## రాజ్యసభకు నితీశ్ నామినేషన్

**పాట్నా,మార్చి5 వెలుతురు:**

బీహార్ సీఎం నితీశ్ కుమార్ గురువారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి ఖ్యాతి సింగ్ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ నామినేషన్ పేపర్లను అందజేశారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసినట్లు నితీశ్ తన ఎక్స్‌లో వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం అమిత్ షా పాట్నాకు వచ్చారు. ఆయనకు సిఎం నితీశ్ స్వాగతం పలికారు. బీహార్‌కు అత్యధిక కాలం సీఎంగా బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తిగా నితీశ్ రికార్డు క్రియేట్ చేశారు. అయితే రాజ్యసభలో సభ్యుడు కావాలన్న కాంక్ష ఉన్నట్లు ఆయన తెలిపారు. నితిశ్ తన అభిప్రాయాన్ని ఎక్స్‌లో వ్యక్తం చేశారు. బీహార్ రాజకీయాల్లో పెను మార్పులు జరగనున్నట్లు ఆయన చెప్పారు. నితీశ్ తప్పుకోవడంతో.. బీహార్‌కు బీజేపీ అభ్యర్థి సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక నితీశ్ కుమారుడు నిషాంత్.. డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. రెండు దశాబ్దాల పాటు తనపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచారని, దీని ఆధారంగానే బీహార్‌కు సేవ చేశానని, మీ నమ్మకం, మద్దతుతోనే బీహార్‌ను కొత్త అభివృద్ధి కోణం వైపు తీసుకెళ్లినట్లు చెప్పారు. తనపై నమ్మకాన్ని ఉంచి సపోర్టు ఇచ్చినందుకు గతంలో అనేక సార్లు కృతజ్ఞలు చెప్పినట్లు నితీశ్ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుంచి.. బీహార్ అసెంబ్లీ, మండలితో పాటు.. పార్లమెంట్ ఉభయసభల్లోనూ సభ్యుడిని కావాలన్న కాంక్ష ఉండేదని చెప్పారు. ఆ కోరికతోనే రాజ్యసభ సభ్యుడిని అయ్యే సందర్భం వచ్చిందన్నారు. భవిష్యత్తులో మీతో ఇదే రకమైన రిలేషన్ కొనసాగుతుందన్నారు. కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. బీహార్ సీఎం పోస్టు రేసులో నిత్యానంద్ రాయ్‌తో సమ్రాట్ చౌదరీ ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు మోడీ ఫోన్

చేశారు. యుద్ధం విషయంలో దౌత్యానికి మోడీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో మోడీ పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హతమయ్యాడు. అనంతరం ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్, అమెరికా మద్దతు గల గల్ఫ్ దేశాలపై విరుచుకుపడింది. గల్ఫ్ దేశాల్లో భారీగా ఆస్తులు ధ్వంసమయ్యాయి. దీంతో గల్ఫ్ దేశాధినేతలకు మోడీ ఫోన్ చేసి ఖండించారు. తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు ఫోన్ చేసి యుద్ధం ముగింపునకు దౌత్యం నిర్వహించాలని కోరారు. ‘ఈ రోజు నా స్నేహితుడు అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో మాట్లాడాను. పశ్చిమాసియా పరిస్థితి, చర్చలు, దౌత్యానికి సంబంధించి మా ఉమ్మడి ఆందోళనలను చర్చించాం. శాంతి, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి మేము దగ్గరగా పాల్గొనడం, ప్రయత్నాలను సమన్వయం చేయడం కొనసాగిస్తాం.‘ అని రాసుకొచ్చారు. పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఈ సంభాషణ జరిగిందని.. ప్రపంచ నాయకులు సంయమనం, దౌత్యపరమైన చర్చలకు మోడీ పిలుపునిచ్చారు. గత నెల 28న ఇరాన్ అధ్యక్ష భవనంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేశాయి. దీంతో ఖమేనీ సహా కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు చనిపోయారు. అనంతరం ఇరాన్ కూడా ప్రతీకారంగా దాడులకు దిగింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ



జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## అర్ధరాత్రి ఆపదొస్తే.. ఖమ్మం పరుగు తీయాల్సిన అవస్థలు ఇక ఉండవు!




శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సుమారు రూ. 26 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

**జిల్లా ఆసుపత్రిని మరిపించేలా వసతులు**

గతంలో కేవలం 30 పడకలతో, అరకొర వసతులతో ఉన్న ఈ ఆసుపత్రి వల్ల ప్రజలు పడ్డ ఇబ్బందులను మంత్రి గుర్తు చేసుకున్నారు. “నాడు ప్రసవం కావాలన్నా, అత్యవసర చికిత్స కావాలన్నా ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లడం తప్ప మరో మార్గం ఉండేది కాదు. కానీ ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం వచ్చాక, జిల్లా హెడ్ క్వార్టర్ ఆసుపత్రిని మరిపించేలా ఇక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నాం. డయాలసిస్ యూనిట్లు, అత్యాధునిక పరికరాలతో కూడిన వైద్యాన్ని రాబోయే కొద్ది నెలల్లోనే ఇక్కడ అందుబాటులోకి తెస్తాం“ అని భరోసా ఇచ్చారు.

**వైద్యులు దేవుళ్లతో సమానం.. ఇక్కడే ఉండాలి!**

వైద్య సిబ్బంది పనితీరుపై మంత్రి దిశానిర్దేశం చేశారు. “ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు పెట్టి భవనాలు కట్టవచ్చు.. కానీ డాక్టర్ అందుబాటులో ఉంటారనే నమ్మకం రోగికి కలిగినప్పుడే ఆ ఆసుపత్రికి సార్థకత ఉంటుంది. డాక్టర్లు, సిబ్బంది ఎక్కడో ఉండటం కాదు.. ఈ హెడ్ క్వార్టర్స్‌లోనే నివసించాలి. చర్ల, మణుగూరు, ఇల్లందు ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయి. ఇక్కడ కూడా అదే అంకితభావం కావాలి. విధుల్లో చిత్తశుద్ధి చూపే సిబ్బందికి నా నియోజకవర్గం తరఫున ప్రత్యేక బహుమతులు అందజేస్తాను“ అని ప్రకటించారు.

**విద్య, వైద్యమే మా ప్రభుత్వ అజెండా**


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదవాడికి నాణ్యమైన చదువు, వైద్యం అందించడమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. “కేవలం వైద్యమే కాదు.. రాబోయే రోజుల్లో విద్యారంగంలోనూ విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి. గడిచిన రెండేళ్ల మూడు నెలల కాలంలోనే మౌలిక వసతుల కల్పనలో మనం ఎంతో పురోగతి సాధించాం. ఈ ప్రభుత్వం ఎవరినీ నొప్పించదు.. కానీ ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి ప్రజలకు ఫలితాలు అందించాలి“ అని స్పష్టం చేశారు.

**కాంట్రాక్టర్ కి ఆదేశాలు...**

“మార్చిలో పనులు మొదలవుతున్నాయి.. యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, మళ్లీ డిసెంబర్ నాటికే ఈ ఆసుపత్రిని ప్రారంభించాలి“ అని గడువు విధించారు. అనంతరం మంత్రి పొంగులేటి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు , మండల నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## అసోంలో డోనర్ ప్రాజెక్టుల పురోగతి భేష్

అజయ్ తివారీ వెల్లడించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, ఇప్పటి వరకు దాదాపు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందన్నారు. ఒక్క సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటుతోనే 27 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏటా వృద్ధి రేటు పెరుగుతోందని, అదే సమయంలో క్రైం రేటు తగ్గుతోందని, కేంద్రం నూతనంగా అమలు చేస్తున్న క్రిమినల్ చట్టాల అమలులతోనూ ముందంజలో ఉన్నట్లు వివరించారు. మైనింగ్ రంగంలో చేపట్టిన సంస్కరణలతో దేశంలో అసోం నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ సిబ్బంది పనితీరులోనూ ఎంతో మార్పు వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలవల్లే అస్సోం రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల్లో గణనీయమైన పురోగతి కన్పిస్తోందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం రోజున అస్సాం రాష్ట్ర రాజధానిలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర అతిథి గృహంలో సమీక్ష నిర్వహించారు రాష్ట్రంలోని దిమా హసావో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. తొలుత అసోంలో కేంద్ర నిధులతో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై రెండు గంటలకుపైగా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ తివారీ, డీజీపీ హర్మీత్ సింగ్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందార్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులను ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేటాయించడంతోపాటు ఆయా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండటంతో ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రజల జీవన ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని తెలిపారు. ముఖ్యంగా హోం, ఆరోగ్యం, వ్యవసాయం, రోడ్లు & తాగునీటి రంగాల్లో అస్సాం రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. విద్య, పోషణ అభియాన్ నిధులు, వృత్తి విద్యలో అసెస్‌మెంట్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.



వైద్య రంగంలో డాక్టర్ల, పారామెడికల్ సిబ్బంది కొరత ఉందని దీనిని అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 35 జిల్లాలుంటే... 14 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని, ఇకపై ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం తప్పనిసరి చేసినట్లు అధికారులు తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీలు లేవని, ప్రైవేట్ ఆసుపత్రుల సంఖ్య కూడా తక్కువేనని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడానికి “గుణోత్సవ్” పేరుతో ముఖ్యమంత్రి మొదలు కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తున్నామని, దీంతో డ్రాపవుట్స్ తగ్గడంతోపాటు విద్యా ప్రమాణాలు పెరిగాయని తెలిపారు. పీఎంశ్రీ స్కూల్స్ ఏర్పాటుతో విద్యా ప్రమాణాల స్థాయి కూడా పెరిగిందన్నారు. వ్యవసాయ రంగంలో 27 శాతం పంటలకు మాత్రమే సాగు నీరందుతోందని, ఇక్కడ అన్ని పంటలకు సాగు నీరందించడం పెద్ద సవాల్ గా మారిందని అధికారులు తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద నిర్దేశిత లక్ష్యాలను సైతం అధిగమిస్తున్నట్లు తెలిపారు.

అసోం రాష్ట్ర అధికారులు అందించిన నివేదిక ప్రకారం... రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, అభివృద్ధి పనుల పురోగతి చాలా బాగుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. అనంతరం ఆస్పిరేషన్ డిస్ట్రిక్ట్ (ఆకాంక్షిత జిల్లా) దిమాహసావో జిల్లాలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేకంగా సమీక్షించారు. వీబీజీ రామ్ జీ పథకం అమలులో చాలా వెనుకబడి ఉందన్నారు. ఆయిల్ ఫాం పంటల సాగు, స్కిల్ డెవలెప్ మెంట్, ఆరోగ్య పథకాల అమలు తీరులోనూ కొంత వెనుకబడి ఉందని, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పీఎం ఆవాస్ యోజన పథకంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యంలో 80 శాతం మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన 20 శాతం పనులను సైతం ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని కోరారు. మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఉదయం గౌహతిలోని ప్రసిద్ధ శక్తి పీఠమైన కామాఖ్య దేవి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకుని ఆలయ పండితుల ఆశీర్వచనం అందుకున్నారు. కాగా బండి సంజయ్ ఈరోజు శుక్రవారం ఉదయం గౌహతి నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి దిమా హసావో జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు తీరు తెన్నులను ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు.

## మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథలో మరమ్మత్తులు

### - రెండ్రోజులు పాటు నీటి సరఫరా నిలిపివేత

**మెదక్,మార్చి5( వెలుతురు):**

వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య పరిష్కారానికి సమ్మర్ యాక్షన్ ఎ÷–లాన్ తయారీకి చర్యలు తీసుకున్నట్లు మిషన్ భగీరథ ఏఈ నాగభూషణం ప్రకటనలో తెలిపారు.

ఇందులో భాగంగా పెద్దరెడ్డిపేట వద్ద పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు, రాయిపహాడ్ వద్ద స్లూయి?సవాల్స్ రిపేర్లు, సివిల్ పనులు, సంపులు శు భ్రపరచడం తదితర నిర్వహణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులు పూర్తిచేయడం కోసం సింగూరు నుంచి జిల్లాలకు నీటి సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. మెదక్ నియోజకర్గంలోని 275 నివాస ప్రాంతాలు, మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలు, అందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గం, టేక్మాల్ మండలాల్లోని 80 నివాస ప్రాంతాల పరిధిలో నేడు, రేపు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వేసవి నిర్వహణ పనుల కోసం చేపడుతున్న ఈ పనులను గుర్తించి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు

రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్దాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో ’తల్లిదండ్రుల సమాన బాధ్యత’ పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

వెలుతురు

## నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులను సత్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ





**హైదరాబాద్ వెలుతురు మార్చి 05:**
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్రం నుంచి నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు అభిషేక్ మను సింగ్వి గారిని మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన ప్రతి కార్యకర్తను, నాయకుడిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని, తగిన సమయంలో వారికి ఉన్నత పదవులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిజమైన కార్యకర్తలను గుర్తించి సరైన సమయంలో ఏఐసీసీ నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వేం నరేందర్ రెడ్డి ని రాజ్యసభ సభ్యులుగా నియమించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గురువారం రోజున నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని, వారిరువురిని శాలువాతో సత్కరించడమే కాకుండా, ఈ గౌరవం కల్పించిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దంపతులకు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం

### డా. రేఖా బోయలపల్లి వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు





**హైదరాబాద్ వెలుతురు మార్చి 05:**
తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి గారి కుమారుడి వివాహ కార్యక్రమానికి అతిథిగా హైదరాబాద్‌కు విచ్చేసిన మల్లికార్జున ఖర్గే గారు మరియు వారి సతీమణి గారికి నేడు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు మరియు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కమలాక్షి రాజన్న గారితో కలిసి తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖా బోయలపల్లి ఖర్గే దంపతులకు స్వాగతం పలికారు. ఈ శుభకార్యానికి విచ్చేసిన ఖర్గే గారికి డా. రేఖా బోయలపల్లి ధన్యవాదాలు తెలుపుతూ, వివాహ బంధంలోకి అడుగుపెడుతున్న వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## 2027 కల్లా నాంపల్లి స్టేషన్ ఆధునీకరణ

### - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్,మార్చి5 వెలుతురు:**
హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ తరహాలో ఆధునిక హంగుల్నీ కల్పిస్తామని వెల్లడించారు. నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. తొలి దశలో రూ.327 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, దశల వారీగా స్టేషన్ రూపు రేఖలే మారుస్తామని స్పష్టం చేశారు. నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఆధునీకరణ పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. అలాగే చర్లపల్లిని అత్యాధునకంగా తయారు చేశామని అన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు సాగుతున్నాయని అన్నారు.

## వాయిదాలు - నినాదాల రణరంగం.. పార్లమెంటుకు ఏమైంది?



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

భారత ప్రజాస్వామ్యానికి గుండెకాయ వంటిది పార్లమెంటు. ప్రజా సమస్యలు ప్రతిధ్వనించాల్సిన చోట, ప్రజల ఆశలు ఆవిష్కృతమవ్వాల్సిన వేదికపై ఇప్పుడు అపశ్రుతులు వినిపిస్తున్నాయి. లోక్‌సభ మరియు రాజ్యసభలు చట్టాల రూపకల్పనకు, దేశ భవిష్యత్తును నిర్దేశించే చర్చలకు నిలయాలు. కానీ, ఆధునిక పార్లమెంటరీ సంస్కృతి ఇప్పుడు వాయిదాల పర్వంగా, నినాదాల హోరుగా, వెల్‌లో నిరసనల రణరంగంగా మారిపోవడం అత్యంత ఆందోళనకరం. చర్చల నాణ్యత పడిపోవడం అంటే ప్రజాస్వామ్యపు పునాదులే బలహీనపడటమే. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే సభలో వాదనలు ఉండాలి, కానీ వివాదాలు కాదు.ఒకప్పుడు మన పార్లమెంటు చారిత్రక ఘట్టాలకు సాక్ష్యంగా నిలిచేది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో, సభలో చర్చలు జరిగితే దేశమంతా ఆసక్తిగా వినేది. జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆచార్య కృపలానీ వంటి మహనీయులు సభలో అడుగుపెడితే, అది ఒక జ్ఞాన యజ్ఞంలా ఉండేది. రాజ్యాంగ నిర్మాతలు ఈ సభను ప్రజల ఆకాంక్షలకు దర్పణంగా భావించారు.అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసే ప్రసంగాలు వినడానికి అధికార పక్షం కూడా ఆసక్తి చూపేది. రామ్‌మనోహర్ లోహియా, హెచ్.వి. కామత్ వంటివారు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ప్రధాని నెహ్రూ స్వయంగా సభలో ఉండేవారు. బిల్లులపై గంటల తరబడి, కొన్నిసార్లు రోజుల తరబడి లోతైన చర్చలు జరిగేవి. ఒక చిన్న చట్టాన్ని తీసుకువచ్చినా, దాని వల్ల సమాజంపై పడే ప్రభావం ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించేవారు. ఆ రోజుల్లో లోక్‌సభ సంవత్సరానికి 120 రోజుల కంటే ఎక్కువ సమావేశమయ్యేది. కానీ నేడు? గడిచిన కొన్ని దశాబ్దాలుగా పార్లమెంటు సమావేశాల రోజుల సంఖ్య పడిపోతూ వస్తోంది. ప్రజాస్వామ్యానికి ఇదొక హెచ్చరిక. 1950, 60లలో వంద రోజులకు పైగా జరిగిన సమావేశాలు, ఇప్పుడు 60 నుండి 70 రోజులకు పరిమితమయ్యాయి. 2021 శీతాకాల సమావేశాలు కేవలం 18 రోజులే జరిగాయి. సభను నిర్వహించకుండానే కోట్లాది రూపాయల ప్రజల డబ్బు వృథా అవుతోంది.అంతేకాకుండా, బిల్లులను ఆమోదించే తీరు అత్యంత వేగంగా, చర్చ లేకుండా జరిగిపోతోంది. అనేక కీలక బిల్లులు స్థాయీ సంఘాల (Parliamentary Standing Committees) పరిశీలనకు వెళ్లకుండానే గంటల్లో ఆమోదం పొందుతున్నాయి. ఇది శాసన నిర్మాణ ప్రక్రియలోని ముఖ్యమైన దశను కాలరాయడమే. నిపుణుల సలహాలు, పౌర సమాజం అభిప్రాయాలను విస్మరించి చేసే చట్టాలు భవిష్యత్తులో అనేక చిక్కులకు దారితీస్తాయనేది సుస్పష్టం.

పార్లమెంటరీ చర్చల పతనం వెనుక అనేక సామాజిక, రాజకీయ కారణాలు ఉన్నాయి,ఒకప్పుడు పార్టీలకతీతంగా దేశ తూతూమంత్రంగా జరిగిపోతున్నాయ హైదరాబాద్ అభివృద్ధి, నిరుద్యోగ సమస్య, నీళ్ళు-నిధుల పంపిణీ వంటి విషయాలపై ప్రజా ప్రతినిధులు లోతైన విశ్లేషణ చేయడం లేదు. ప్రశ్నోత్తర సమయం నామమాత్రమైపోయింది. శాసనసభలు అంటే కేవలం పాలక, ప్రతిపక్షాల మధ్య కుస్తీ పోటీలు కావు, అవి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రాలు.పార్లమెంటరీ చర్చల తగ్గింపు ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది ప్రభుత్వ పారదర్శకత తగ్గిపోతుంది. ప్రభుత్వం తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సభను వాయిదా వేయడానికి మొగ్గు చూపుతుంది. తొందరపాటుతో చేసిన చట్టాలు కోర్టుల పాలు అవుతున్నాయి. తీన్ తలాక్, సిఏఏ వంటి చట్టాల విషయంలో



ప్రయోజనాలపై చర్చ జరిగేది. ఇప్పుడు పాలకపక్షం అంటే తప్పు,ప్రతిపక్షం అంటే అడ్డంకి అనే మైండ్‌సెట్ పెరిగిపోయింది. చర్చ కంటే గొడవకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీ ఫిరాయింపులను అరికట్టడానికి తెచ్చిన ఈ చట్టం, మరోవైపు ఎంపీల స్వేచ్ఛను హరించివేసింది. పార్టీ విప్‌కు వ్యతిరేకంగా మాట్లాడితే అనర్హత వేటు పడుతుందనే భయంతో, ఎంపీలు తమ సొంత అభిప్రాయాలను, తమ నియోజకవర్గ ప్రజల ఆవేదనను వ్యక్తపరచలేకపోతున్నారు. వారు పార్టీ లైన్ అనుసరించే రోబోలుగా మారిపోయారు. 24 గంటల వార్తా చానళ్ళు, సోషల్ మీడియా వచ్చాక, సభలో లోతైన చర్చ చేయడం కంటే, సభ బయట కెమెరాల ముందు క్యాచీ స్టేట్‌మెంట్లు ఇవ్వడానికే నేతలు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్లమెంటులో మాట్లాడిన దానికంటే, ట్విట్టర్‌లో ఎన్ని ట్రెండ్స్ వచ్చాయనేదే వారి పనితీరుకు కొలమానంగా మారిపోయింది. కేంద్రంలోనే కాదు, రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అసెంబ్లీలు ఇప్పుడు కేవలం నిందారోపణల వేదికలుగా మారిపోయాయి. రాష్ట్ర అప్పుల భారం, నీటి పంపిణీ, వ్యవసాయ సంక్షోభం వంటి కీలక అంశాలపై చర్చ జరగడం లేదు. బడ్జెట్ ఆమోదం, ముఖ్యమైన బిల్లుల పాసింగ్ జరిగిన రచ్చ ఇందుకు నిదర్శనం. చట్టసభలపై ప్రజలకు నమ్మకం పోతోంది. రాజకీయాల పట్ల విముఖత, ఓటింగ్‌లో పాల్గొనకపోవడం వంటివి పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి మారాలంటే తక్షణ చర్యలు అవసరం .రాజ్యాంగ సవరణ ద్వారా సంవత్సరానికి కనీసం 100-120 రోజులు సమావేశాలు జరగాలని నిబంధన విధించాలి. ప్రతి బిల్లు తప్పనిసరిగా స్థాయీ సంఘానికి వెళ్ళాలి. ఆ సంఘాల విచారణలను ప్రత్యక్ష ప్రసారం (Live Telecast) చేయాలి. ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరును PRS Legislative Research వంటి సంస్థల డేటా ద్వారా పరిశీలించాలి. ఎన్నికల సమయంలో చర్చల్లో పాల్గొనని నేతలను ప్రశ్నించాలి.పార్లమెంటు సజీవంగా ఉండాలంటే చర్చలు, వివాదాలు ఉండాలి కానీ, వాయిదాలు కాదు. అంబేడ్కర్ అన్నట్లు, ప్రజాస్వామ్యం కేవలం ప్రభుత్వ రూపం కాదు, అదొక జీవన విధానం. ఆ జీవన విధానాన్ని కాపాడుకోవడం కేవలం రాజకీయ నాయకుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. పార్లమెంటరీ సంస్కృతిని పునరుద్ధరించడం అంటే ప్రజాస్వామ్యాన్ని బ్రతికించుకోవడమే!


## ఘనంగా భట్టి తనయుడి వివాహం

### - సిఎం రేవంత్ తదితర ప్రముఖుల హాజరు



**హైదరాబాద్,మార్చి5( వెలుతురు):**
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం వైభవంగా జరిగింది. శంషాబాద్ లో జరిగిన వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారిని అభినందించారు. గవర్నర్ విజ్ణుదేవ్ వర్మ, నటుడు చిరంజీవి తదితర ప్రముఖులు కూడా వివాహ వేడుకకు హాజరయ్యారు. పలువురు మంత్రులు, మాజీమంత్రులు కూడా హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కూడా సూర్య విక్రమాదిత్య వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. తెలంగాణ,






ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. బంధుమిత్రుల సమక్షంలో భారీ జనసందోహం మధ్య వీరి వివాహం ఘనంగా జరిగింది.

## లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

- తిరుమలకు కాలినడకన చేరుకున్న కవిత
- త్వరలోనే రాజకీయ పార్టీ ఏర్పాటు
- తెలంగాణ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళతామని ప్రకటన



**తిరుపతి,మార్చి5 వెలుతురు:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.



## కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

- హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం
- అవతకవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి
- తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్,మార్చి5 వెలుతురు:**
కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేదికపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో అధికార దుర్వినియోగం జరిగిందని హైకోర్టుకు ఏజీ వెల్లడించారు. ఇక పిటిషనర్ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పలువురిపై కమిషన్ తప్పుడు అభియోగాలు నమోదు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో బిజినెస్ రూల్స్ ఎక్కడా ఉల్లంఘించ లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్ తరుఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసీఆర్‌ను సాక్షిగా పిలిచి దోషిగా ఆరోపణలు చేయడం సరికాదంటూ న్యాయవాది తన వాదనలు వినిపించారు. తప్పుడు విధానంలో కమిషన్ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్థల మార్పిడి, ప్రాజెక్ట్ ఖర్చు అంచనాతోపాటు నిర్మాణ సంస్థలకు ఇవ్వడంలో ఎవరు లబ్ది పొందలేదన్నారు. ఈ కాళేశ్వరం కమిషన్ నివేదిక చెల్లదని.. దీనిపై స్టే ఇవ్వాలని హైకోర్టును పిటిషనర్ న్యాయవాది కోరారు. ఈ వాదనలు విన్న హైకోర్టు.. తదుపరి విచారణ మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

# సంపాదకీయం..

# ప్రజలను మంచే.. మూసీ అభివృద్ధి తగదు !

అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ డానికి పాలకుల దూరదృష్టి, చిత్తశుద్ధి లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి?



ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ధి వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

**- దిగుమతుల సుంకాలను తిరిగి చెల్లించాల్సిందే**

**- అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు**



**వాషింగ్టన్,మార్చి5( వెలుతురు):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇకపై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే పక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ పక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ పక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

# అమెరికా కోసం భరాత నావికాదళం

**- అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్**

**- వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం**



**న్యూఢిల్లీ,మార్చి5( వెలుతురు):** మధ్యప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకలను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తున్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.

# గరీబిహటావో అంటూనే పట్టపగలు పేదవాళ్ల ఇండ్లు ప్రజా పాలనలో కూలుస్తారా...?



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.


**గరీబీ హటావో అని నినదిస్తూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, అదే పేదల ఇళ్లను పట్టపగలు కూల్చిస్తే ఆ నినాదం అర్థం ఏమిటి? పేదరికాన్ని తొలగించడమా, లేక పేదలనే తొలగించడమా? ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాల పాత్ర ప్రజల జీవితాలను రక్షించడం, గౌరవించడం, అభివృద్ధి చేయడం. కానీ ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల వినోభాబావే నగర్ భూదాన్ భూముల ఘటన ఈ ప్రాథమిక విలువలన్నిటినీ ప్రశ్నార్థకం చేస్తోంది. ఇది కేవలం కొన్ని గుడిసెలు కూల్చివేత కథ కాదు, ఇది ప్రభుత్వ బాధ్యత, రాజ్యాంగ హామీలు, మానవ హక్కులు, అభివృద్ధి పేరుతో జరిగే భూవ్యవహారాలు, రాజకీయ నైతికత, ఒకే ఘటనలో ప్రతిబింబించిన దృశ్యం.**

వెలుగుమట్ల ప్రాంతం చరిత్రలోకి వెళ్లాలి. అక్కడి 147, 148, 149 సర్వే నంబర్లలో సుమారు 60 ఎకరాల భూమి భూదాన్ ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చిన భూమిగా స్థానికులు చెబుతున్నారు. భూదాన్ భావన స్వతంత్ర భారతదేశంలో సామాజిక న్యాయానికి ప్రతీక. భూమిలేని పేదలకు సాగు లేదా నివాస హక్కు కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం. ఆ ఆత్మస్ఫూర్తిలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో 2014 జనవరిలో భూదాన్ ట్రస్ట్ బోర్డు 1,895 మందికి 100 గజాల చొప్పున పట్టాలు ఇచ్చినట్లు రికార్డులు చెబుతున్నాయి. పేదలు దరఖాస్తులు పెట్టుకుని, ప్రొసీడింగ్స్ తీసుకుని, లే అవుట్ పొందారు అని ప్రజలు తెలియజేస్తున్నారు. ఆ పత్రాల ఆధారంగా జీవితం కట్టుకట్టుకున్నారు. 15 ఏళ్లుగా అక్కడ గుడిసెలు వేసుకుని, క్రమంగా ఇళ్లు కట్టుకుని, కాలనీలుగా మారిన ఆ ప్రాంతం ఒక్కరోజులో అక్రమమైపోతుందా?

ప్రభుత్వం చెబితేనే హక్కు వస్తుందా? లేక హక్కు ఒకసారి చట్టబద్ధ ప్రక్రియ ద్వారా కలిగితే అది రాజ్యాంగ రక్షణ పొందుతుందా? ఈ ప్రశ్నలే ఇప్పుడు వెలుగుమట్ల బాధితుల నోట వినిపిస్తున్నాయి. వారు చెబుతున్నది సూటిగా ఉంది. "మాకు పట్టాలు ఉన్నాయి. మేము 2014 తర్వాత మా శక్తిమేరకు ఇళ్లు కట్టుకున్నాం. 15 ఏళ్లుగా నివసిస్తున్నాం." ఒకవేళ నిజంగానే వారు అక్రమంగా నివాసం ఉంటే, అధికారులు ఈ ఎనిమిదేళ్లుగా ఎందుకు మౌనం పాటించారు? ఎందుకు చర్చలు జరపలేదు? ఎందుకు పునరావాసం గురించి ముందస్తు నోటీసులు ఇవ్వలేదు? ఎందుకు కోర్టు తీర్పు స్పష్టత కోసం వేచి చూడలేదు?

ఈ ఘటనలో మరొక కోణం కూడా ప్రజల చర్చలో ఉంది. ఖమ్మం కొత్త కలెక్టరేట్ నిర్మాణం, నాగ్‌పూర్‌అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆ ప్రాంత భూవిలువలను అమాంతం పెంచాయి. ప్రస్తుతం ఎకరం రూ.8 కోట్ల వరకు పలుకుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొంతమంది మంత్రులు లేదా వారి అనుచరులు ముందుగానే భూములు కొనుగోలు చేశారనే ఆరోపణలు ప్రజల్లో ఉన్నాయి. భూదాన్ భూములకు ఆనుకొని 46 ఎకరాల భూమి ఒక వర్గానికి చెందిన వ్యక్తుల వద్ద ఉందని, మరొక మంత్రి కుటుంబానికి చెందిన కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఆ 60 ఎకరాలపై దృష్టి పెట్టిందని చర్చ జరుగుతోంది. ఈ ఆరోపణలు నిజమా కాదా అనేది విచారణ విషయం. కానీ ప్రశ్న మాత్రం సీరియస్, అభివృద్ధి ప్రాజెక్టుల సమాచారం ముందుగానే తెలిసి, పెట్టుబడులు పెట్టి, ఆ తర్వాత పేదల నివాసాలను తొలగించడం జరిగితే అది ప్రజాస్వామ్య నైతికతకు విరుద్ధం కాదా?

ప్రభుత్వం తరపున ఒక వాదన ఉండవచ్చు, అది ప్రభుత్వ భూమి, చట్టబద్ధంగా రక్షించాల్సిందే. కానీ చట్టం అమలు చేసే విధానం కూడా చట్టబద్ధంగానే ఉండాలి. పునరావాసం లేకుండా, నోటీసులు స్పష్టంగా ఇవ్వకుండా, ఉదయం 6 గంటలకు భారీ పోలీసు బలగాలు, 50 బుల్డోజర్లతో వెళ్లి ఇళ్లను నేలమట్టం చేయడం పరిపాలనా దృఢత్వమా, లేక అధికార దార్షికమా? కనీసం ఇంట్లో ఉన్న పప్పులు, ఉప్పులు, పిల్లల పుస్తకాలు తీసుకునే సమయం ఇవ్వకపోవడం ఏ మానవత్వానికి చెందింది?



ఇక్కడ రాజ్యాంగ హామీలను గుర్తు చేసుకోవాలి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కును ప్రతి పౌరుడికి హామీ ఇస్తుంది. జీవితం అంటే కేవలం ప్రాణం కాదు, గౌరవంతో జీవించే హక్కు. సుప్రీంకోర్టు 'ఓల్గా టెల్లిస్ వర్సెస్ బాంబే మున్సిపల్ కార్పొరేషన్' కేసులో జీవనోపాధి హక్కు ఆర్టికల్ 21లో భాగమని స్పష్టం చేసింది. అలాగే 'చమేలీ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' కేసులో నివాస హక్కు కూడా జీవించే హక్కులో అంతర్భాగమని పేర్కొంది. ఈ తీర్పులు ప్రభుత్వాలపై ఒక నైతికచట్టబద్ధ బాధ్యతను ఉంచాయి, పేదలను అకస్మాత్తుగా రోడ్డున పడేయకుండా, పునరావాసం కల్పించి, గౌరవంగా తరలించాలి.

వెలుగుమట్ల ఘటనలో బాధితుల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఉన్నారు. వారి పుస్తకాలు, సర్టిఫికెట్లు, సామాన్లు కూలిన ఇళ్లలో మిగిలిపోయాయి. అభివృద్ధి పేరుతో ఒక తరం భవిష్యత్తును నేలమట్టం చేయడం సమంజసమా? అభివృద్ధి అంటే భవనాల నిర్మాణం మాత్రమే కాదు, మానవ జీవితాల సంరక్షణ కూడా. ఒకవైపు మంత్రి మీడియా ముందు "అర్హులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు కట్టిస్తాం" అని ప్రకటించడం, మరోవైపు ఇళ్లను ముందుగా కూల్చడం, ఈ విరుద్ధ వైఖరి ప్రజల్లో అనుమానాలు కలిగిస్తోంది.

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి అధికారం ఉంటుంది. కానీ ఆ అధికారం ప్రజల సమ్మతితో, రాజ్యాంగ పరిమితుల్లోనే వినియోగించాలి. పేదల పట్ల ప్రభుత్వాల వైఖరి ఎప్పుడూ ఒక పరీక్ష. సంపన్నుల విషయంలో చర్చలు, సర్దుబాట్లు, పరిహారాలు, అన్నీ జరుగుతాయి. కానీ పేదల విషయంలో బలప్రయోగం త్వరగా కనిపిస్తుంది. ఇదే అసమానత భావనను పెంచుతుంది.

ఈ ఘటనలో మరో ముఖ్యాంశం,సమయస్ఫూర్తి. గత ప్రభుత్వం కూడా ఒకసారి వీరిని వెళ్లగొట్టాలని చూసి వెనక్కి తగ్గిందని సమాచారం. ఎనిమిదేళ్లుగా సమస్య కొనసాగుతుంటే అకస్మాత్తుగా ఇప్పుడు ఎందుకు అత్యవసరమైంది? భూమి ధర పెరగడమే కారణమా? లేక వాస్తవంగా ప్రజాప్రయోజనం కోసం అవసరమా? ప్రజలకు ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం రావాలి.

'గ్రామీణ పేదల కోసం అనేక సంఘాలు ' అనేక పార్టీలు, వంటి సంస్థలు దశాబ్దాలుగా ప్రభుత్వ భూములను పేదలకు కేటాయించేందుకు కృషి చేస్తున్నాయి. వారి ఆధ్వర్యంలోనే దరఖాస్తులు, ప్రొసీడింగ్స్ జరిగాయని బాధితులు చెబుతున్నారు. ఒకవేళ ఆ ప్రక్రియలో లోపాలుంటే, బాధ్యత ఎవరిది? పేదలదా, లేక ఆమోదాలు ఇచ్చిన అధికారులదా? ప్రభుత్వ యంత్రాంగం చేసిన తప్పులకు పేదలు శిక్ష అనుభవించాలా?

ఇక్కడ కాంగ్రెస్ పార్టీపై రాజకీయ విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఎంపీగా రాహుల్ గాంధీకి కేటాయించిన ఇల్లు ఖాళీ చేయమన్నప్పుడు పెద్ద ఎత్తున జాతీయ స్థాయిలో నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వేలాది పేద కుటుంబాలు రోడ్డుపైకి రావడంపై అదే స్థాయిలో స్పందించలేదని విమర్శకులు అంటున్నారు. రాజకీయంగా ఎవరు సరైందో తేల్చడం ప్రజల పని. కానీ నైతికంగా మాత్రం ఒక ప్రమాణం ఉండాలి. అది అధికారంలో ఉన్నప్పుడు కూడా అదే విధంగా అమలు కావాలి.

బుల్డోజర్లు గోడలను మాత్రమే కూల్చగలవు, ప్రజల నమ్మకాన్ని కూల్చితే తిరిగి నిర్మించడం కష్టం. వెలుగుమట్ల ఘటనలో ప్రధాన నష్టం ఇటుకలది కాదు,నమ్మకానిది. ప్రభుత్వం ముందుగా చర్చించి, పునరావాసం ప్రకటించి, గడువు ఇచ్చి, గౌరవంగా తరలిస్తే ఈ ఉద్రిక్తత ఉండేదా? అభివృద్ధి మరియు మానవ హక్కులు పరస్పర విరుద్ధాలు కావు. సరైన ప్రణాళికతో రెండూ సాధ్యమే.

ఇప్పుడు అవసరం ఏమిటి? మొదట, పూర్తి స్థాయి స్వతంత్ర విచారణ. భూదాన్ పట్టాల చట్టబద్ధత, భూమి యాజమాన్య హక్కులు, అధికారుల నిర్ణయ ప్రక్రియ, పారదర్శకంగా ప్రజల ముందుంచాలి. రెండవది, బాధితులకు తక్షణ పునరావాసం,ఇళ్ల స్థలాలు మాత్రమే కాదు, తాత్కాలిక నివాసం, ఆర్థిక సహాయం, పిల్లల విద్యకు ప్రత్యేక ఏర్పాట్లు. మూడవది, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా స్పష్టమైన పునరావాస విధానం రూపొందించాలి.

ప్రభుత్వం నిజంగా ప్రజా ప్రభుత్వం కావాలంటే, తన చర్యల్లో న్యాయం, దయ, పారదర్శకత చూపాలి. వెలుగుమట్ల ఘటన ఒక హెచ్చరిక. అభివృద్ధి పేరుతో పేదల జీవితాలను పణంగా పెడితే ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. రాజ్యాంగ హామీలను గౌరవిస్తేనే ప్రజల విశ్వాసం నిలుస్తుంది.

చివరగా ఒక మూల్యమైన సత్యం,అభివృద్ధి అంటే కాంక్రీట్ కట్టడాలు కాదు, మనుషుల గౌరవం. పేదల కన్నీళ్లు ఎండిపోయాక కట్టిన విల్లాలు ఎంత విలువైనవైనా, సమాజానికి అవి శాంతి ఇవ్వవు. ప్రభుత్వం తన చర్యలను పునఃపరిశీలించి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటేనే ఈ గాయం మానుతుంది. లేకపోతే "గరీబీ హటావో" అనే నినాదం ప్రజల చెవుల్లో ఒక వ్యంగ్యంగా మారుతుందనేది నగ్న సత్యం .

# ఇంటర్నేషనల్ స్టాండర్డ్ కంప్యూటర్ ఒలంపియాడ్స్ పరీక్షల్లో హయత్ నగర్ విద్యార్థుల ర్యాంకుల సునామి



**హయత్‌నగర్ వెలుతురు మార్చి 05:**
హయత్‌నగర్ పాఠశాలలో నిర్వహించిన (ISCO) ఇంటర్నేషనల్ స్టాండర్డ్ కంప్యూటర్ ఒలింపియాడ్స్ పరీక్షలలో ఈ-ఛాంప్స్ విభాగంలో విద్యార్థులు తమ సత్తా చాటారు, పాఠశాలలో నిర్వహించే పరీక్షలలో కాకుండా ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ సబ్జెక్టులపై అవగాహన పెంచడానికి, పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడతాయి. ఈ పరీక్షలలో నారాయణ- ఆల్ ఇండియా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ర్యాంకులు సాధించారు,ఎన్. అభిజ్ఞ( ఆల్ ఇండియా 3 వ ర్యాంకు, స్టేట్ 2 వ ర్యాంకు,) పి హర్షవర్ధన్, (ఆల్ ఇండియా 6వ ర్యాంకు, స్టేట్ 4 వ ర్యాంకు) ,సి.హెచ్. సుజిత్ (ఆల్ ఇండియా 7 వ ర్యాంకు, స్టేట్ 5 వ ర్యాంకు),బి.ఐ శ్రేయాన్షి (ఆల్ ఇండియా 9 వ ర్యాంకు, స్టేట్ 7 వ ర్యాంకు)యు. మహాదేవ్,(ఆల్ ఇండియా 8 వ ర్యాంక్, రాష్ట్ర వ్యాప్తంగ 6వ ర్యాంక్) మరియు,కె.హితీక్ష ( ఆల్ ఇండియా స్థాయిలో 10వ ర్యాంకు,రాష్ట్ర వ్యాప్తంగ 8వ ర్యాంక్) నారాయణ- ఆల్ ఇండియా మరియు రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జి.యం గోపాల్ రెడ్డి, ఏ.జి.యం రవీంద్రబాబు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఎ. ఓ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పిల్లలను ప్రోత్సహించే దిశగా ఉండాలని పేర్కొన్నారు.

# మంచాల గ్రామంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టిన గ్రామసర్పంచ్

**- మంచాల గ్రామప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవ చేస్తాం**

**- మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్**



**మంచాల వెలుతురు మార్చి 05:**
మంచాల మండలం మంచాల గ్రామంలో వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు త్రాగునీటి కొరత రాకుండా చేయాలని ఉద్దేశంతో గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉపసర్పంచ్ పందుల లింగం గౌడ్ మంచాల గ్రామంలోని సమస్యలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వారి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు నాలుగు బోర్లు ప్రెస్సింగ్ చేయించడం గతంలో మూడు కొత్త బోర్లు వేయడం 8 పాత బోర్లు రిపేరు చేయించడం జరిగింది వాటిలో కొత్త మోటా ర్లు రెండు రోజులలో ఏర్పాటు చేస్తాం అని అన్నారు గ్రామంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి స మస్య అవసరాలకు వినియోగించే నీటి సమస్య లేకుండా చూస్తాం అని అన్నారు ప్రజలకు ఇ లాంటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులందరూ ప్రజలకు సేవ చే స్తారు అని అన్నారు కార్యక్రమంలో మంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎ ద్మనరేందర్ రెడ్డి వార్డు సభ్యులు గ్యార జంగయ్య ఏరుకొండ మహేష్ పూడుతల సాయిలు గ్యా ర శేఖర్ గ్రామస్తులు నీళ్ల కృష్ణ ముదిరాజ్ అశ్వలబాల రాజు గడ్డం బాబయ్య యలమోని యా దయ్య ముదిరాజ్ కుమ్మరి రాములు ఏర్పుల నరసింహ కడారి శ్రీశైలం జమ్మ బీరప్ప ఆవ మల్ల య్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి కాశి విశ్వనాథ విగ్రహ ప్రతిష్టాపన

**- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.**



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 05:**
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి, జయబేరీ కాలనీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి కాశి విశ్వనాథ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హన్మంత్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు సమర్పించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో కొంపల్లి మహిళ అధ్యక్షురాలు చల్ల మాధవి & గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సంతోష్, కొలన్ జీవన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సందర్భంగా ఆరుట్ల గ్రామంలో మాజీ వార్డు సభ్యుడు మహమ్మద్ సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు



**- బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి కుమారుడు త్వరగా కోలుకోవాలని అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు**

**మంచాల వెలుతురు మార్చి 05:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని మదీనా మసీద్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మాజీ వార్డు సభ్యుడు మహమ్మద్ సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమంఏర్పా టు చేశారుఈ సందర్భంగా బి ఆర్ ఆర్ ఫౌండే షన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి తనయుడు బూడిద సాయి కీర్తన్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురై గాయపడి హాస్పిటల్లో చి కిత్స పొందుతున్న నేపథ్యంలో బూడిద సాయి కీర్తన్ రెడ్డి త్వరగా కోలుకొని తిరిగి ఇంటికి ఆరో గ్యంగా రావాలని ఆరుట్ల గ్రామ మైనార్టీ పెద్దలు సోదరులు ఆ అల్లా దేవునికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆరుట్ల గ్రామంలో గ్రామసభ గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

**- గ్రామ సర్పంచ్ మానిపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నుకం రాజు ముదిరాజ్**





**మంచాల వెలుతురు మార్చి 05:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామం లోగ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామసభలో ప్రజలు వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు ముఖ్యంగా గ్రామంలో అక్కడక్కడ వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ జామ్ అయి డ్రైనేజీ నీరు రోడ్లపైకి రావడంతో ప్రజ లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు అండర్ గ్రౌండ్ డ్రై నేజి పైపులు చిన్న సైజులో ఉండడం తో మొత్తం జామ్ అవుతుంది అని అధికారుల దృష్టికి తీ సుకువచ్చారు అలాగే గ్రామంలో విద్యుత్ సంబంధించి లో ఓల్టేజీ సమస్య వల్ల ఇండ్లల్లో టీవీలు ఫ్యాన్లు ఫ్రిజ్లు కాలిపోతు న్నాయని అన్నారు వెంటనే ప్రజా ప్రతినిధులు స్పందించి లో ఓల్టేజీ స మస్య ఉన్న వార్డుల్లో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి లో ఓల్టేజి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉపసర్పంచ్ నుకం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులతో పెం డింగ్ లో ఉన్న పనులకు నిధులు ఖర్చు పెట్టడం జరిగింది అని అన్నారు ఎక్కడెక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నాయో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామపంచాయతీకి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తాను గ్రామంలో సమస్యలు పరి ష్కారం చేస్తాము అన్నారు నో ఓల్టేజి విద్యు త్ సమస్య గురించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్యలేకుండా చేయిస్తాం అని అన్నారు ఎక్కడెక్కడ డ్రైనేజీ సమస్య ఇబ్బందికరంగా ఉన్నదో అక్కడ సిబ్బందితో క్లీన్ చే యిస్తాం అ ని అన్నారు ప్రజలకు ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న సమస్యల పరిష్కారం కో సం గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులతో కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం అ ని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ వార్డు సభ్యులు పంది శేఖర్ కొండిగారి శ్రావణ్ ఆనంగల్ల జగన్నాథం మంకు మమత వినోద్ మంద మాధవి మో హన్ రెడ్డి పున్నం రాము రావుల జంగయ్య మానిపాటి భానుప్రసాద్ మాడుగుల బాలమని కృష్ణగౌడ్ మొగ్రిపద్మ ఐలయ్య మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ లాలగారి మణెమ్మ సాతిరిసత్యం గ్రామపం చాయతీ కారోబార్ సాతిరి శంకరయ్య మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామపెద్దలు వివిధ శాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ ను పరామర్శించిన టీజీవో హైదరాబాద్ నేతలు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 05:**
కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ తల్లి గుర్క మంగమ్మ అకాల మరణం చెందిన నేపథ్యంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో సహచర టి.జి.వో అధికారులు మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గురువారం రోజున మాజీ ఎమ్మెల్యే నివాసంలో టి జి ఓ నేతలు మంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి తనయుడునాగం శశిధర్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు స్టేట్ ప్రెసిడెంట్ వెంకటనర్సయ్యా యాదవ్, వైస్ ఛైర్మన్ బి. రాములు యాదవ్, చైర్మన్ శంతన్న యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాలగౌడ్, ఆర్. రవి, కౌన్సిలర్ అర్జునయ్య, టి.జి.వో హైదరాబాద్ బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ క్రొత్త విద్యాసాగర్, పి.పిరయ్య యాదవ్, డి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# పట్టణాభివృద్ధికి దిశానిర్దేశం

**- నేడు శంకర్‌పల్లికి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ రాక**

**శంకర్‌పల్లి, వెలుతురు మార్చి 5:**
నేడు శంకర్ పల్లికి తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ సెక్రటరీ, సి.డి.ఎం.ఏ., డా. టి.కె. శ్రీదేవి శంకర్‌పల్లి మునిసిపాలిటీకి విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ఆమె అధికారికంగా ప్రారంభించనున్నారు. పట్టణాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారం మరియు మౌలిక వసతుల మెరుగుదల లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మరియు ఇతరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పురపాలక సంఘం కమిషనర్ యోగేష్ విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- కన్నుల పండుగ కాప్రా ప్రెస్ క్లబ్ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం**



**ఉప్పల్, మార్చి 05 (వెలుతురు):**
జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమ్యూనిటీ హాల్లో కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉంటానని, సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని సూచించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టులతో ఉద్యమ కాలం నుంచి మంచి



సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.
చర్లపల్లి మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి మాట్లాడుతూ జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు కష్టసుఖాల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి మాట్లాడుతూ జర్నలిస్టులు గత దశాబ్దకాలంగా తాను చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించి తన ఉన్నతికి ఎంతో దోహదం చేశారని ప్రశంసించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కాప్రా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జక్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుగొండ సతీష్ బాబు, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యారెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు అంబటి వెంకటాచలం, కనుకుల రజనీకాంత్ రెడ్డి, జీవీఎన్ రావు, సుడుగు మహేందర్ రెడ్డి, బిజెపి హెచ్.బి కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్, సంపత్ రావు, రేగొండ వెంకులు, బిఆర్ఎస్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు, బిఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపే, బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకురాలు షేర్ మణమ్మ, బిఆర్ఎస్ నాయకులు గోగికర్ శివకుమార్, ఎస్ఎ. రహీం, రేగళ్ల సతీష్ రెడ్డి, శివసేన రాష్ట్ర కార్యదర్శి పూస శ్రీనివాస్, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, బిఆర్ఎస్ నాయకులు సుంకర సుశీల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గంప కృష్ణ గుప్తా, రేబెల్లి శ్రీనివాస్ గుప్తా, తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మహాత్మా గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ మాజీ పారా మిలిటరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర సైదయ్య గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో....

భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. చిరంజీవి, కోశాధికారి సిహెచ్ వి. రామరాజు, ఉపాధ్యక్షులు బివి పుల్లారావు, కె. హనుమయ్య, సంయుక్త కార్యదర్శులు ఎన్. సదాలక్ష్మి, టి శ్రీనివాస్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్. అశోక్ రెడ్డి, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ జి వెంకట్ రెడ్డి, సలహాదారులు వి. శేఖర్, వి. శ్రీరాములు, బి. శ్రీనివాస్ గుప్తా, ఎన్.జి. బాల గంగాధర్ రావు, పి. శివప్రసాద్, ఎన్. సురేందర్, కాలనీ నాయకులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సన్మానించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు గున్నా రాజేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి యానాల ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. మధు, సుభాష్ చంద్రబోస్, ప్రభాకర్ తదితరులు హాజరై ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.

### ఘనంగా పదవీ ప్రమాణ స్వీకారం

కాప్రా ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులుగా మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులుగా గంగి కృష్ణ, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పటేల్ నరసింహ, యాట రాజు, వెంకటాపురం రవి, రామకృష్ణ, శ్రీహరి, రవి యాదవ్, వాసు, ఎండి. రియాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

నల్గొండ **వెలుతురు**

# ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్న బీజేపీ ప్రభుత్వం

**- మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మహిళా దినోత్సవం జరపండి**

**- పీవో డబ్ల్యు పిలుపు**



**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 05:**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (MGNREGA) నీరుగార్చే కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ప్రగతిశీల మహిళా సంఘం (POW) జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. మార్చి 1నుండి 8వ తేదీ వరకు గ్రామాల వారీగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాలను జరపాలని, మార్చి 7న నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్‌లో జరిగే జిల్లా సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పి.ఓ.డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్రమ్మ మాట్లాడుతూ, "ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా రద్దు చేసే కుట్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కోతలు విధించడం, పేరు మార్పు చేయడం వంటి చర్యలు తీసుకుంటోంది. ఇది మహిళలు, దళితులు, ఆదివాసీలకు తీవ్రంగా నష్టం కలిగించగలదు" అన్నారు. నార్కట్‌పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో జరిగిన సమావేశంలో మహిళా కూలీలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోరాట దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పజ్జూరు పద్మ, చిరబోయిన కళమ్మ, మీడిదొడ్డి ధనమ్మ, ఖమ్మంపాటి సత్తమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వినూత్న వేషధారణలో సర్పంచ్ ఉప సర్పంచ్!

**గుండాల మార్చి 05 (వెలుతురు):**



గుండాల మండలం వెల్మజాల గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాల్చింది. వేల సంఖ్యలో సంచరిస్తున్న కోతులు గ్రామ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను అపహరించడం, మహిళలు, వృద్ధులను భయపెట్టడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. కొన్నిసార్లు రక్కి గాయపరిచిన సందర్భాలూ ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోతుల బెడదపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం సమస్యకు వినూత్న పరిష్కారం అన్వేషించింది. ఈ క్రమంలో సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీనుకు వచ్చిన ఆలోచన మేరకు చింపాంజీ మాస్కులు తెప్పించి, సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్ మరియు వార్డు సభ్యులు చింపాంజీ వేషధారణలో కోతులను తరిమే కార్యక్రమాన్ని చేపట్టారు.ఎక్కువగా కోతులు సంచరించే కాలనీల్లో చింపాంజీ వేషాలు ధరించి పరుగులు పెడుతూ, హావభావాలతో కోతులను భయపెడుతున్నారు. ఈ చర్యతో కోతులు తాత్కాలికంగా భయంతో పారిపోతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. వేషధారణ కొంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేశామని సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను తెలిపారు. కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు ఉప సర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్ వెల్లడించారు.గ్రామంలో అమలు చేసిన ఈ వినూత్న ఆలోచనపై ప్రజలు అభినందనలు తెలుపుతూ, "ఐడియా అదుర్స్" అంటూ ప్రశంసిస్తున్నారు.


# మృతుల కుటుంబాలకు పరామర్శలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 05:**
నార్కెట్‌పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి సుభాష్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యం చెప్పి పరామర్శించారు. అలాగే నార్కెట్‌పల్లి మండలం చిన్నతుమలగూడం గ్రామానికి చెందిన పులిపలుపుల మల్లయ్య భార్య పులిపలుపుల నిర్మల గారు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, నేడు చిరుమర్తి లింగయ్య వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 05:**
మండలం మునిపంపుల గ్రామానికి చెందిన తాళ్ల లింగస్వామి కుమార్తె వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లో జరగగా అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ జిల్లా నాయకులు బద్దుల రమేష్ మాజీ సర్పంచులు డోగ్గిపర్తి జానకి రాములు, కట్ట యాదయ్య. గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ల అశోక్ ఉపసర్పంచులు తాళ్ల క్రాంతి కుమార్, చొప్పరి నరసింహ, వార్డు మెంబర్లు నల్ల సైదులు, మేకల రాములు నాయకులు బొడ్డుపల్లి రాజు, మామిళ్ల కుమార్, ఎడవెల్లి మునేష్, కాయ యాదయ్య, ఎడవెల్లి కిట్టు తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వంత గ్రామం పై మమకారం అభినందనీయం...

**- మల్లాపురం గ్రామ సర్పంచ్ మంగ సత్యనారాయణ**

**- మల్లాపురం గ్రామంలో చింతకుంట్ల కీర్తన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం**

**యాదగిరిగుట్ట , వెలుతురు ( మార్చి 5 )**
సొంత గ్రామం పై మమకారం చూపడం అభినందనీయమని మనం ఎంత ఎత్తుకు ఎదిగినా , ఏ ప్రాంతంలో ఉన్నా సొంత గ్రామాన్ని మర్చిపోకూడదని మల్లాపురం గ్రామ సర్పంచ్ మంగ సత్యనారాయణ అన్నారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గురువారం ఆ గ్రామానికి చెందిన ఎన్నారై చింతకుంట్ల కీర్తన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మల్లాపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ చింతకుంట్ల కీర్తన్ రెడ్డి తమ చింతకుంట్ల రవీందర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా హైదరాబాదు కూకట్పల్లికి చెందిన ప్రతిమ హాస్పిటల్స్ వారి సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంగ సత్యనారాయణ వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ



చింతకుంట్ల కీర్తన్ రెడ్డి సొంత గ్రామాన్ని గుర్తుంచుకొని సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. మున్ముందు ఆయన గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించాలని గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో డాక్టర్ ప్రతీక్ , డాక్టర్ ప్రదీప్ రెడ్డి డాక్టర్ హరినాథ్ డాక్టర్ వంశీ తదితరుల ఆధ్వర్యంలో 20 మంది వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. గుండె , ఆర్థోపెడిక్ జనరల్, గైనిక్ , పల్మనాలజీ తదితర వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. బీపీ షుగర్ టెస్టులు జరిపారు. అదేవిధంగా ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు మహిళలు గ్రామస్తులు భారీ ఎత్తున తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ చింతకుంట్ల కీర్తన్ రెడ్డి కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేసి అభినందించారు. తన స్వగ్రామం మల్లాపురం అంటే తనకు ఎంతో ప్రేమ అని వైద్య శిబిరం నిర్వాహకులు ఎన్ఆర్ఐ చింతకుంట్ల కీర్తన్ రెడ్డి అన్నారు. మున్ముందు గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిన్న బాలరాజు, ఇండ్ల వెంకటేష్, ఒగ్గు బిక్షపతి, కర్రే సత్తయ్య, కర్రే మల్లయ్య , కళ్లెం శ్రీనివాస్ గౌడ్, కర్రె రాజయ్య, గవ్వల మల్లేష్, జి జహంగీర్ , చింతకుంట్ల నాగేందర్ రెడ్డి, చల్లూరి యాదగిరి, రఘుపతి, ఒగ్గు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**- ప్రాథమిక విద్యనే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది**

**- మండల విద్యాధికారి ధారా సింగ్**

**సూర్యాపేట వెలుతురు మార్చి 05:**
గురువారం రోజున ఆత్మకూరు(ఎస్ ) మండలం పాతర్ల పహాడ్,హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను సూర్యాపేట జిల్లా అకడమిక్ ప్యానల్ పర్యవేక్షణ బృందం నోడల్ అధికారి వాంకుడోత్ వెంకన్న నాయక్ మరియు సభ్యులు కస్తూరి కిషన్ ప్రసాద్,గుణగంటి నరసింహారావులు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల విద్యాశాఖ అధికారి శ్రీ ధారాసింగ్ కూడా ఆకస్మికంగాపాల్గొని విద్యార్థినీ విద్యార్థుల ప్రగతిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆకస్మికంగా హాజరైన ఆత్మకూర్ (ఎస్)మండల విద్యాశాఖ అధికారి శ్రీ ధారాసింగ్ గారు మాట్లాడుతూ ప్రాథమిక విద్యనే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ కమిటీలు తమ బాధ్యతను నిబద్ధతతో పరిశీలిస్తున్నారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు సంపూర్ణంగా పర్యవేక్షణ చేస్తూ,సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వానికి నివేదికలు అందించే దిశలో పనిచేయాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులకు వృత్తిపరమైన మెళకువలు,తగిన సూచనలు అందిస్తూ, ఆత్మకూరు(ఎస్) మండలంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు,ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చే ఈ గొప్ప ప్రక్రియలో తగిన సహకారాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సన్నీళ్ల అంజయ్య,కవితా గ్రేస్ ఉపాధ్యాయులు సైదులు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ పర్యవేక్షణలో భాగంగా విద్యార్థుల నమోదు,హాజరు, ఉత్తీర్ణత,పాఠశాల మౌలిక




వసతులు, త్రాగునీటి సౌకర్యం,పిల్లలు సంతోషకర వాతావరణంలో బోధనాభ్యాసన ప్రక్రియలో పాల్గొంటున్నారా? ఈ ప్రక్రియలో ఉపాధ్యాయులు బోధనోపకరాలను ఏమేరకు ఉపయోగిస్తున్నారు? పాఠ్యపుస్తకం, వర్క్ బుక్ లెర్నింగ్ అవుట్ కమ్స్ అలైన్మెంట్లో ఉన్నాయా? లేదా? మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో వండారా? లేదా ఉపాధ్యాయుల హాజరు మరియు పాఠశాలలో నిర్వహించవలసిన అన్ని రకాల రిజిస్టర్స్ రికార్డులను, ఫార్మేటివ్,సమ్మేటివ్ మూల్యాంకనం, విద్యార్థినీ విద్యార్థులలో ఆంగ్లము మరియు తెలుగు గణితము పరిసరాల విజ్ఞానం రాత అంశాలు,రీడింగ్ క్యాంపెయిన్ పరిశీలించడం జరిగింది అదేవిధంగా విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్,పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు సకాలంలో అందాయా?లేదా? వంటి అంశాలను పరిశీలించడం జరిగింది.

# ఇంటింటా సిపిఎం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.




**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 05:**
మండల కేంద్రంలో బుధవారం రాత్రి జరిగిన సిపిఐఎం టౌన్ కమిటీ సమావేశం సందర్భంగా సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, టౌన్ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ మాట్లాడుతూ ఈనెల 8న ఆదివారం రోజున ఇంటింటా సిపిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఐఎం భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ హాజరవుతున్నారని వారన్నారు. ప్రజల వద్దకు వెళ్లడం ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది. ఈ ప్రజా పోరాటాలకు ఉద్యమ నిర్మాణానికి మేధావులు, ప్రజలు, సానుభూతి పరులు, ఉద్యమ శ్రేయోభిలాషులు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించగలరని కోరనైనది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బావశీడ్లపెల్లి బాలరాజు, గొరిగే సోములు, పల్లె సత్యం, కడారి రాములు, విశ్వరూప చారి, కామిశెట్టి చంద్రశేఖర్, ఎన్. రాము తదితరులు పాల్గొన్నారు.

# రాపోలు సహస్ర నిఖిల్ సాయి పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బీసీ జేసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్



**మిర్యాలగూడ వెలుతురు మార్చి 05:**
బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాపోలు పరమేష్,శిరీషల కుమారుడు కుమార్తె సహస్ర నిఖిల్ సాయిల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం తుమ్మడం లోని కోట మైసమ్మ గుడి దగ్గర వెంకట అనంత పద్మనాభ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారులను ఆశీర్వదించిన వారిలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ బంటు వెంకటేశ్వర్లు గోదా రవీందర్ ఉన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే నా బాధ్యతలి - సర్పంచ్ భరత్ కుమార్

**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 05:**
నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ ప్రజా పాలనలో



భాగంగా ప్రతిరోజూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారు. "ప్రజల సమస్యే నా సమస్య" అనే భావంతో గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గురువారం ఒక వికలాంగుడు తన పెన్షన్ కోసం ఇచ్చిన అర్జీపై స్పందించిన సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే సర్పంచ్ భరత్ కుమార్ సేవలను పట్టణ ప్రజలు అభినందిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# నార్కట్‌పల్లి పంచాయతీ భూములు క్లియర్ చేసి నిజమైన యజమానులకు ఇవ్వాలి

**- జెనిగె కనకయ్య మాజీ వార్డు సభ్యులు**

**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 05:**
నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భూముల విషయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి న్యాయంగా వ్యవహరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. పంచాయతీకి సంబంధించిన భూములన్నింటిని పూర్తిగా పరిశీలించి, క్లియర్ చేసి ఎవరి భూమి వారికి న్యాయంగా ఇవ్వాలని కోరుతున్నారు. భూముల విషయంలో ఉన్న వివాదాలను పారదర్శకంగా పరిష్కరించి గ్రామ ప్రజలకు న్యాయం చేస్తే, గ్రామ ప్రజలందరూ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియజేస్తారని అన్నారు. పంచాయతీ భూముల విషయంలో సరైన నిర్ణయాలు తీసుకుని గ్రామంలో శాంతి వాతావరణం నెలకొల్పాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

# నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల క్రిష్ణారెడ్డి



**మర్రిగూడ వెలుతురు మార్చి 05:**
మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల గిరిబాబు గారి ఆహ్వానం... మేరకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిర్మించిన.. నూతన గృహప్రవేశం కార్యక్రమం లో... కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త ఇంటికి నిర్వహించిన ప్రత్యేక పూజలో వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని గృహ యజమానులు పగిళ్ల గిరిబాబు గారికి శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇంటిలో వారికి ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా సాధారణ



నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తాయని అన్నారు. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలి, ఇందిరమ్మ ఇళ్లుడనిరుపేదల ఆత్మగౌరవ లోగిళ్లు కావాలి

# జాల హేమలత అకాల మరణంనివాళులు అర్పించినలి: సర్పంచ్ భరత్ కుమార్



**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 05:**
నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన జాల హేమలత అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యులు జిల్లా మహేష్‌తో పాటు బషీర్, మంద గిరి, వెంకట్రావు, ప్రణయ్ తదితరులు పాల్గొని జాల హేమలత మృతికి తమ సంతాపాన్ని తెలియజేశారు.

# ఆయన... ఐలయ్యకు ఆత్మబంధువు..!!

- స్నేహమంటే ఇలా ఉండాలి అని నిరూపిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, గడ్డమీది మాధవులు గౌడ్
- స్నేహ బంధానికి ఆదర్శంగా నిలుస్తున్న మిత్రులు..
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ప్రతి విషయంలో తోడుగా ఉంటున్న ఆత్మీయ మిత్రుడు గడ్డమీది మాధవులు గౌడ్
- వారిది క్లాస్మేట్స్ గా ఏళ్ల తరబడి కొనసాగుతున్న బలమైన బంధం
- వారిద్దరి మధ్య ఎంతటి అనుబంధం.. అంటే మాధవులు చెబితే కాదనలేని బీర్ల...!!
- చాలాకాలంగా రాజకీయాలలో వీరిద్దరిది సక్సెస్ ఫుల్ జోడి
- వారిద్దరు కలిసి రాజకీయ వ్యూహం రచిస్తే విజయం వారి ముందు వాలాల్సిందే...!!
- యాదగిరిగుట్టలో బీర్ల ఎంపీటీసీగా గెలుపులో మాధవులుదే కీలక పాత్ర ...
- ఇక అక్కడి నుండి వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా.... రాజకీయ విజయ యాత్ర కొనసాగిస్తున్న ఆత్మీయ మిత్రులు



**యాదగిరిగుట్ట , మార్చి 05, ( వెలుతురు )**

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన వర్తక సంఘం అధ్యక్షులు గడ్డమీది మాధవులు గౌడ్ ఇద్దరు క్లాస్మేట్స్... క్లాస్మేట్స్ గా ఆత్మీయ మిత్రులుగా వారిద్దరి జోడి పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. స్నేహితులంటే ఇలా ఉండాలి... క్లాస్మేట్స్ అంటే ఇలా మెదులుకోవాలి అనే విధంగా వారు ఒకరికొకరు విలువ ఇవ్వడం. ఒకరి అభిప్రాయానికి మరొకరు కట్టుబడి ఉండడం , ఒకరి మాటను మరొకరు గౌరవించడం అనేది వీరిద్దరికే చెల్లుతుందేమో అన్నంతగా వీరి స్నేహబంధం కొనసాగుతోంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. క్లాస్మేట్స్, చిన్ననాటి స్నేహితులు, మిత్రులను అనేకమందిని చూస్తుంటాము... కానీ వీరి స్నేహం లో ఒక ప్రత్యేకత ఉంది. క్లాస్ మేట్స్ గా మొదలైన వీరి స్నేహం ప్రేమ, గౌరవం, ఆప్యాయతలతో బలపడి ఈ మిత్రులు ఇద్దరూ ఏ రంగంలో అడుగుపెట్టినా ఆ రంగంలో విజయ పరంపర కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. బీర్ల ఐలయ్య గతంలో సైదాపురం పాల సంఘం చైర్మన్ గా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా, సైదాపురం సర్పంచ్ గా, కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడిగా గ్రామ స్థాయి నుండి రాజకీయాలలో సాధారణ కార్యకర్తగా అంచలంచలుగా ఎదుగుతూ వచ్చారు. ఒకానొక సందర్భంలో బీర్ల ఐలయ్య యాదగిరిగుట్టలో గుండ్లపల్లి పరిధిలో ఎంపీటీసీగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆ సమయంలో ఆయనకు ప్రధానంగా అండగా నిలిచింది ఆయన క్లాస్మేట్ , ఆత్మీయ మిత్రుడు అయిన గడ్డమీద మాధవులు గౌడ్. ఇక అక్కడి నుండి వారు రాజకీయాలలో వరుసగా విజయ దుందుభి మోగిస్తూ వస్తున్నారు. గతంలో కూడా వీరిద్దరూ రాజకీయంగా అనేక విజయాలు సాధించారు. కాంగ్రెస్ పార్టీలో వీరిద్దరూ కలిసి వ్యూహరచన చేస్తే ఇక వారి వ్యూహానికి తిరుగులేదు అనేది అనేక మంది చెబుతుంటారు. వారి వ్యూహానికి విజయం దాసోహం కావాల్సిందే అని పలువురు అనేక సందర్భాలలో అనడం గమనార్హం . క్లాస్మేట్స్ గా ఆత్మీయ మిత్రులుగా గడ్డమీద మాధవులు గౌడ్ మొదటి నుండి బీర్ల ఐలయ్య కు రాజకీయంగా ఇతర అనేక విషయాలలో విలువైన సలహాలు, సూచనలు చేస్తూ బీర్ల ఐలయ్య విజయానికి నిరంతరం శ్రమిస్తూ కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. రాజకీయాలే కాకుండా వారిద్దరు ఏ రంగంలో పనిచేసినా, ఏ విషయంలో ముందుకెళ్లినా ఒకరి మాట ఒకరు కాదనకుండా మంచి మిత్రులుగా కొనసాగుతున్నారు . ప్రధానంగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా, ఆలేరు ఎమ్మెల్యేగా ఉన్నత స్థానంలో బీర్ల ఐలయ్య ఉన్నప్పటికీ తన క్లాస్మెట్ అయిన గడ్డమీది మాధవులు గౌడ్ మాటకు ఇప్పటికీ అదే విలువ , అదే ప్రాధాన్యతను ఇస్తుంటారు. అసలైన స్నేహం, స్నేహ బంధానికి విలువ ఇవ్వడం అంటే ఇదీ అని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొందరు స్నేహితులు ఒక స్థాయికి ఎదగగానే మొదటి నుంచి తమకు సహకరించిన , ఆత్మీయంగా ఉన్న మిత్రులను మర్చిపోతుంటారు ...కానీ ఎంత ఎదిగినా గతాన్ని మర్చిపోకుండా, తన మిత్రుడి మాటకు విలువ ఇవ్వడం అనేది బీర్ల ఐలయ్య గొప్పతనానికి నిదర్శనం అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.... గతంలో బీర్ల ఐలయ్య సాధారణ కార్యకర్తగా, గ్రామ మండల స్థాయి నాయకుడిగా , ప్రజాప్రతినిధిగా కొనసాగిన సమయంలో కూడా ఇదే తరహాలో గడ్డమీది మాధవులు గౌడ్ మాటకు ప్రాధాన్యతను ఇచ్చేవారు. అది ఇప్పటికీ అలానే కొనసాగిస్తున్నారు. ఇలా ఒకరినొకరు అంత ఆత్మీయంగా, ఆప్యాయంగా వారి స్నేహాన్ని కొనసాగిస్తూ.... స్నేహమంటే ఇలా ఉండాలంటూ పలువురికి ఆదర్శంగా నిలవడం అభినందనీయం అని చెప్పవచ్చు . బీర్ల ఐలయ్య సైదాపురం నుండి యాదగిరిగుట్ట వచ్చి ఎంపీటీసీగా పోటీ చేయాలి అని నిర్ణయించుకున్న టైం లో ఎన్ని ఇబ్బందులు కష్ట నష్టాలు వచ్చినా ఆయనకు అండగా నిలబడి ఆయనను గెలుపు దిశగా ముందుకు తీసుకెళ్లడంలో గడ్డమీద మాధవులు గౌడ్ కీలకపాత్ర పోషించారు. అప్పటి ఎన్నికల్లో ఎంపీటీసీగా బీర్ల ఐలయ్య ఘన విజయం సాధించారు. ఇక అక్కడి నుండి రాజకీయంగా వారిద్దరూ ఒకరి మాటకు ఒకరు విలువనిస్తూ ముందుకు సాగుతున్నారు . ఇప్పటికి బీర్ల ఐలయ్య అనేక సందర్భాలలో వారి క్లాస్మేట్స్ అంతా కలిసిన సందర్భంలో కానీ , రాజకీయంగా ఇతరత్రా జరిగే పలు సమావేశాలలో గడ్డమీది మాధవులు గౌడ్ కృషిని, ఆయన ప్రత్యేకతను ప్రత్యేకంగా బీర్ల ఐలయ్య ప్రస్తావిస్తుంటారు. మాధవులు ఏది చెప్తే అదే చేద్దాం... అన్నంతగా ప్రాధాన్యతను ఇస్తారు. నన్ను ముందుండి నడిపించే మా అన్న మాధవులన్న అంటూ అనేక వేదికలపై బీర్ల ఐలయ్య బహిరంగంగా వ్యాఖ్యానించిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. ఇలా అనేక సందర్భాలలో వారి మధ్య స్నేహబంధం, ఐక్యత ఒకరి అభిప్రాయానికి మరొకరు విలువను ఇచ్చుకోవడం అనేది పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. వారి క్లాస్మేట్స్ కూడా అనేకమంది బీర్ల ఐలయ్య గడ్డమీది మాధవులు గౌడ్ మాటకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుంటారని పలు సందర్భాలలో చెపుతుంటారు. మాధవులు ఏం చెప్తే, ఎలా చెప్తే అదే చేద్దాం అని బీర్ల ఐలయ్య అంటుంటారని వారి క్లాస్మేట్స్ పలు సందర్భాల్లో చెప్పడం గమనించదగ్గ విషయం. వీరిద్దరిని చూస్తుంటే దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన ఆత్మ బంధువు కెవిపి రామచంద్రరావు , ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన ఆత్మీయ మిత్రుడు వేం నరేందర్ రెడ్డిలు గుర్తుకు వస్తుంటారు. బీర్ల ఐలయ్య లాంటి మంచి మిత్రుడు దొరకడం తన అదృష్టమని పలు సందర్భాల్లో గడ్డమీద మాధవులు గౌడ్ చెబుతుంటారు. కొన్ని సందర్భాలలో వీరిద్దరి మధ్య ఉన్న గాడమైన స్నేహాన్ని , వీరిద్దరి మధ్య ఆత్మీయతను చూసి కొంతమంది ఈర్ష్య పడిన సందర్భాలు లేకపోలేదు . ఏది ఏమైనప్పటికీ చాలామంది క్లాస్మేట్స్ కు అనేకమంది స్నేహితులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , వర్తక సంఘం అధ్యక్షులు గడ్డమీద మాధవులు గౌడ్ స్నేహబంధం ఆదర్శం అని చెప్పక తప్పదు.



**పుట్ట హనుమంత్**
( సీనియర్ జర్నలిస్ట్ )

# పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం'



**మోత్కూర్, మార్చి 5,(వెలుతురు న్యూస్ ):**

ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, మౌలిక సదుపాయాలను అంచనా వేయడానికి ప్రభుత్వము ఏర్పాటు చేసిన "ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందము" గురువారము మోత్కూరు మండల వనరుల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి సత్యనారాయణ సమక్షంలో తనిఖీ చేసింది. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ రవి కిరణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలల పనితీరుపై ప్యానల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పాఠశాల పరిసరాల పరిశుభ్రత, క్రీడలు, లైబ్రరీ నిర్వహణ, ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్స్, ఎఫ్.ఎల్.ఎన్, ఉపాధ్యాయుల హాజరు, స్టాక్ రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు , ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి ఉపాధ్యాయులు లలిత , సౌజన్య, రాములు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వినియోగ దారుల హక్కుల పై చైతన్య సదస్సు.



**మోత్కూర్, మార్చి 5,(వెలుతురు న్యూస్ ):**

ప్రపంచ వినియోగదారుల హక్కుల వారోత్సవాల సందర్భంగా గురువారం మోత్కూరు లోని మండల మహిళ సమాఖ్య భవనంలో జరుగుతున్న స్టార్టప్ విలేజ్ ఎంటర్ ప్రెన్యూర్ ప్రోగ్రాంలో పాల్గొన్న మహిళల సమావేశంలో వినియోగదారుల హక్కులు బాధ్యతలపై చైతన్య సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య (ఎఫ్ఎశీ)రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య వినియోగదారులకు హక్కులపై అవగాహన కల్పిస్తూ ప్రతి వినియోగదారుడు వస్తువు కొనేముందు వస్తువుపై ముద్రించిన సమాచారం పూర్తిగా చదివి రసీదు పొందాలన్నారు. వస్తువు కొనేటప్పుడు బరువు, ఎం. ఆర్. పి. రేటు సరిచూసుకోవాలని వస్తు నాణ్యతను పరిశీలించుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్ వస్తువులు కొనేటప్పుడు వారంటీ గ్యారెంటీ కార్డులు బిల్లుతోపాటు పొందాలని సూచించారు. ఒకవేళ వస్తువు నాణ్యత లేక చెడిపోయి నష్టపోతే వినియోగదారుడు కన్స్యూమర్ కోర్టుకు ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు.తూనికల కొలతల్లో తేడాలు, ఆహార పదార్థాలు నాణ్యత లోపించినా, సేవా లోపాలు జరిగినా,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించినా ఆయా శాఖల అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంలు ఫకీరు, కే.పీ. రాజు, జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు శైలజ, కోఆర్డినేటర్ లోడే భాస్కర్,వినియోగదారుల మండల ప్రతినిధి పల్లపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లను, భూములను నిషేదిత జాబితా నుండి తొలగించేదెన్నడు?

**- మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి.**



**మోత్కూర్, మార్చి 5,(వెలుతురు న్యూస్ ):**

స్థానిక ఎమ్మెల్యే గారికి భారత రాష్ట్రసమితి ప్లెక్సీలను తొలగించడానికి ఉన్నశ్రద్ధ మోత్కూరులో నిషేధిత జాబితాలోఉన్నఇండ్లను తొలగించడనికి లేకపోవడం సిగ్గుచేటని మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు .శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో 615 ఇండ్లు మాత్రమే కాకుండా మోత్కూర్ మండలంలో కూడా దాదాపు 2000 ఇండ్లను నిషేధితజాబితాలో చేర్చి త్వరలోవాటిపై హైడ్రా ఉపయోగించడానికి కుట్ర జరుగుతుంది అన్నారు. ఇండ్లు మాత్రమే కాదు అందాద 400 ఎకరాలు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చారని అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించండి వెంటనే నిషేధిత జాబితా నుండిఇండ్లను తొలగించి న్యాయం చేస్తానన్న ఎమ్మెల్యే గారు ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారో అర్థంకావడం లేదన్నారు.ఎన్నికలప్పుడే మాయమాటలు చెప్పడం గెలిచిన తరువాత ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటు అయిందిఅన్నారు.నిజంగా మీరు చెప్పినవి మాయమాటలు కాకుంటే మున్సిపాలిటీ మరియు మండలంలో నిషేధిత జాబితాలో ఉన్నఇండ్లు భూమి గురించి స్థానిక ఎమ్మెల్యే గారు స్పందించి పరిష్కారం చేయాలన్నారు. బి. ఆర్. ఎస్.ప్లెక్సీ లను తీయడం బి. ఆర్. ఎస్.నాయకులపై కేసులు పెట్టడం ద్వారా రాక్షస ఆనందం పొందుతారే తప్ప అంతకన్నా ఏమి చేయలేరన్నారు.ఇండ్లను తొలగించకపోయిన, రైతుబంధు,తులం బంగారం ఇవ్వకపోయిన,పెన్షన్స్ పెంచకపోయిన పైసలిస్తే పదవులోస్తాయి అన్న అహంకార ధోరణిలో ఉన్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. వాళ్లకు బుద్ధిరావాలన్నా పథకాలు అమలు కావాలన్నా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు.

# అల్లాడి వీరేశంకు " దాన విశారద "బిరుదు

**- ప్రకటించిన రంభపురి జగద్గురు**

**- అందించిన పీఠాధిపతులు**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 05:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ ప్రముఖ వ్యాపారవేత, దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం గుప్త కు భక్తి సేవలను గుర్తించి కర్ణాటక రంభపురి వీరసింహాసన మహాసమస్థాన పీఠం జగద్గురు. శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న రేణుకా వీరసోమేశ్వర శివాచార్య స్వామీజీ దాన విశారద అనే బిరుదును ప్రకటించారు. వారి తరఫున తడోల్ ఆశ్రమ పీఠాధిపతి రాజేశ్వర శివాచార్య స్వామీజీ, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి వైరాగ్య శిఖామని అవధూత గిరి మహరాజ్, సిద్దేశ్వరానందగిరి పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. "దాన విశారద" అనే బిరుదును ధార్మిక, విద్యా వైద్యం, ఆశ్రమాలు, దేవాలయాలు, విద్యాసంస్థల నిర్మాణం పేదలకు సహాయం చేసే వారిని గుర్తించి ఈ బిరుదులు ఇస్తారని జగద్గురు పీఠం వారి తరుపున రాజేశ్వర శివాచార స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు,ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 5**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. రామిరెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు మెరుగు లక్ష్మీ, రాజయ్యలు నిర్మించుకుంటున్న ఇంటి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, నిర్మాణం పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేయాలని, ఉగాది లోగా ప్రారంభోత్సవం నకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రాగి జావా అందిస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల పై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం , విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి



పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందించి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో లెక్కలు చేయించి, ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని మంచి ప్రతిభ కనబర్చినందుకు కలెక్టర్ వారిని అభినందించారు. విద్యార్థులు పాఠాలను బాగా అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలను మరింతగా పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, తహసిల్దార్, పి డి.హౌసింగ్ విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






# జహీరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకోవాలి

**మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం...**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 05:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం ఇటీవలి సంవత్సరాల్లో వేగంగా విస్తరిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోకి అనేక శివారు గ్రామాలు విలీనం కావడంతో పాటు పట్టణ జనాభా కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం జహీరాబాద్ పట్టణ జనాభా సుమారు 1 లక్షా 30 వేల వరకు పెరిగినట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దులో ఉన్న జహీరాబాద్ పట్టణం నిత్యం భారీ సంఖ్యలో వాహనాల రాకపోకలు జరిగే కీలక కేంద్రంగా మారిందన్నారు. ఈ కారణంగా జహీరాబాద్ పట్టణం ప్రాంతీయ స్థాయిలో ఒక ముఖ్యమైన వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో పట్టణంలో వస్త్ర వ్యాపార సంస్థలు, షాపింగ్ సెంటర్లు, వ్యాపార సముదాయాలు భారీగా పెరగడం వల్ల వ్యాపార కార్యకలాపాలు గణనీయంగా పెరిగాయని చెప్పారు. అదేవిధంగా పట్టణంలో వివిధ రకాల ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు ఏర్పడటంతో విద్య మరియు వైద్య సేవల కోసం కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో జహీరాబాద్‌కు వస్తున్నారని వివరించారు. జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల ప్రజలతో పాటు సమీపంలోని కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రజలు కూడా ప్రతిరోజూ కొనుగోళ్లు, వైద్య చికిత్సలు



మరియు ఇతర అవసరాల కోసం పట్టణానికి తరలివస్తున్నారని తెలిపారు. ఇక కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న నిమ్జ్ (చీ×వ్గీ) ప్రాజెక్టు కారణంగా ప్రాంతంలో కొత్త పరిశ్రమలు ఏర్పడుతున్నాయని, దీంతో ఇతర ప్రాంతాల ప్రజలు కూడా ఉద్యోగాల కోసం ఇక్కడికి వచ్చి నివసించడం ప్రారంభించారని చెప్పారు. ఈ నేపథ్యంలో పట్టణంలో జనాభా మరియు వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు నిత్యం వాహనాలు మరియు ప్రజల రద్దీతో కిక్కిరిసిపోతున్నాయని అన్నారు. ముఖ్యంగా బస్టాండ్ పరిసరాలు, ప్రధాన మార్కెట్ ప్రాంతాలు, ఆసుపత్రుల వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రంగా కనిపిస్తోందని చెప్పారు. ఉదయం నుంచి రాత్రి వరకు వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాదచారులు రోడ్డు దాటడం కూడా కష్టంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న పోలీసు సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణ పూర్తిస్థాయిలో సాధ్యపడటం లేదని ఆయన తెలిపారు. ఇప్పటికే పలుమార్లు స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు జహీరాబాద్ పట్టణంలో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే జహీరాబాద్‌లో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, అదనపు ట్రాఫిక్ పోలీసులను నియమించి రహదారులపై వాహన రద్దీని నియంత్రించే చర్యలు చేపట్టాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం ప్రభుత్వాన్ని కోరారు.

## నకిరేకల్ త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించాలి

- ఉమ్మడి నల్గొండ జిల్లాలో కేవలం ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం సరికాదు
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్



**నకిరేకల్ వెలుతురు మార్చి 05:**
రాష్ట్రంలో త్వరలో భర్తీ అయ్యే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. నకిరేకల్ లో లింగంగౌడ్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియమించిన కార్పొరేషన్ చైర్మన్ లలో ప్రాధాన్యత కలిగిన మరియు అధిక శాతం పదవులను ఒకే ఒక సామాజిక వర్గానికి కేటాయించారని నియమిత పదవులలో కూడా బీసీలకు అవకాశం ఇవ్వకపోతే ఎలా అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నాం. పేరుకే సామాజిక న్యాయం అని చెప్పుకొని తిరుగుతూ చేతల్లో చూపించకుంటే ఎట్లా అని అన్నారు. మీ చేతిలో ఉన్న పదవులు ఇవ్వకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే బీసీ సమాజం నమ్మదని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి అన్ని పదవులు కేటాయిస్తూ బీసీలను విస్మరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీని నమ్ముకుని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన బీసీలకు మొదటగా మీ చేతిలో ఉన్న కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్ పదవులను బీసీలకు జనాభా దామాషా ప్రకారం ఇచ్చి బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరూరి వెంకటేశ్వర్లు, జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుగుడు రవి యాదవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు బికేఆర్ ట్రస్ట్ అండగా ఉంటుంది - కిషోర్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 05:**
పేద విద్యార్థులకు బికేఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ కిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం కాలనీ, సూరారం గ్రామం, షాపూర్ నగర్, నెహ్రూనగర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట ప్రభుత్వ పాఠశాలల్లో బి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను పంపిణీ చేసిన బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసంవత్సరం 10వ తరగతి తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి తమ ట్రస్ట్ ద్వారా బహుమతులు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా మధ్యతరగతి పేద విద్యార్థులకు అండగా ఉండి వారి చదువుకు అన్ని విధాల బికేఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, సంతోష్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, గజ, పృథ్వీ, మహేష్, సందీప్, జగన్ తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్థానిక మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 05:**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రోడ్డ మేస్త్రినగర్ లోని ఆజి–అలీ– మసీద్ సమీపంలో సయ్యద్ సలీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా గురువారం స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ అనేది కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదని స్నేహం, ఐక్యత సోదర భావానికి చిహ్నం అని శాంతి సామరస్యానికి ప్రతిక సమాజంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. అదేవిధంగా మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధన చేసి ఉపవాస దీక్ష విరమణలో పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన సయ్యద్ సలీంను శ్రీశైలం గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి, చాంద్ పాషా, పున్న రెడ్డి,ఆరిఫ్, షరీఫ్ తోసిపు, షాంషీర్, నబి ఇతర మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

- తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు
- వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం



**హైదరాబాద్,మార్చి5( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్‌ఎస్‌సీ బోర్డులు పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి. అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

## నేటి నుంచి 99 రోజుల ప్రజాపాలన

- ప్రత్యేక లోగో ఆవిష్కరించిన ప్రభుత్వం

**హైదరాబాద్,మార్చి5( వెలుతురు):**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగనున్నారు. మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లకు ఇటీవలే సిఎం నిర్దేశం చేశారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక




సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఇంటర్‌లో మాల్ ప్రాక్టీస్‌కు ఐదుగురు పట్టివేత

**హైదరాబాద్,మార్చి5( వెలుతురు):**
రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి . గురువారం ఇంటర్ మొదటి సంవత్సరం జ్యూలజీ , హిస్టరీ పరీక్షలు జరిగాయి . ఈ పరీక్షల్లో 5 గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడ్డారు. పెద్దపల్లి జిల్లాలో ముగ్గురు, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున పట్టుబడ్డారని అధికారులు వివరించారు. గురువారం నాటి పరీక్షల్లో మొత్తం 4,29,600 మంది విద్యార్థులకు గాను 4,17,656 మంది హాజరయ్యారు. 11,944 మంది గైర్హాజరయ్యారని పరీక్షల అధికారులు వివరించారు.

## నిర్మాణ భవనం వద్ద ప్రమాదం

- కర్రలు కూలి కిందపడ్డ ముగ్గురు మృతి

**హైదరాబాద్,మార్చి5( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలోని టోలిచౌకిలో ఘోర ప్రమాదం జరిగింది. అల్ హస్నాత్ కాలనీలో భవన నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన గోవా కర్రలు కూలిపోవడంతో పై నుంచి కిందపడి ముగ్గురు కార్మికులు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నూతన భవనానికి గోవా కర్రలు కట్టి వాటిపై నిలబడి పనులు చేస్తుండగా ఒక్కసారిగా కట్టెలు కూలడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు, రెస్క్యూ టీమ్ అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడ్డ వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీలు నమోదు

**హైదరాబాద్,మార్చి5( వెలుతురు):**
తెలంగాణలో భానుడు భగభగమంటున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మంలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని, వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**విజయనగరం,మార్చి5( వెలుతురు):**
విజయనగరం జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. పరీక్ష వివరాలు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారు. కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న మందుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

# స్థానిక సంస్థల స్వావలంబనకు కట్టుబడి ఉన్నాం

- జిల్లాల ప్రాతిపదికనే జడ్పీ ఎన్నికల నిర్వహణ
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

**అమరావతి,మార్చి5 వెలుతురు:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీ ఎన్నికలను విభజించిన జిల్లాల ప్రాతిపదికన నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు .. ఇందుకు అనుగుణంగా కసరత్తు జరుగుతోందని.. పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీల పునర్విభజనపైనా న్యాయపరమైన అడ్డంకులు ఏవీ లేవని చెప్పారు. 'స్థానిక సంస్థల స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అసెంబ్లీ లో స్పష్టం చేశారు పవన్. అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలను బలోపేతం చేసే చర్యలను తీసుకున్నాం అన్నారు.. అలాగే రహదారుల విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం చెట్లను తొలగించేటప్పుడు అక్కడ ఎలాంటి ప్రత్యామ్నాయం తీసుకురావాలనే దానిపై పరిశీలన జరుపుతున్నాం అన్నారు.. పర్యావరణ ప్రేమికుడిగా ఈ విషయంలో అన్ని వైపులా ఆలోచించి పచ్చదనాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు.. కేవలం చర్యలు తీసుకోవడమే కాదు.. భవిష్యత్తులోనూ చెట్లను, వృక్షాలను సంరక్షించేలా బలమైన చట్టం తీసుకొచ్చేందుకు ఆలోచిస్తున్నాం అన్నారు.. ఇది కఠినంగా అమలు చేస్తేనే పచ్చదనానికి భరోసా దొరుకుతుందన్నారు పవన్ కల్యాణ్. నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటుతున్నారు తప్పితే.. వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవడం లేదన్నారు పవన్? సభ్యులు నా దృష్టికి తీసుకొచ్చారు. పచ్చదనం సంరక్షణకు సభ్యుల నిశిత దృష్టిని అభినందిస్తున్నాను. అదే విధంగా ఇక మీదట అటవీ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసేవాటికి, నాటే ప్రతి మొక్కకు జియో



ట్యాగ్ వేసే పక్రియ అమలు చేయాలని భావిస్తున్నాం అన్నారు పవన్? నర్సరీల దగ్గర నుంచే దీనికి ప్రత్యేక వ్యవస్థను అమలు చేసేలా ఓ ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తాం. అన్నారు.. బెంగళూరు నర్సరీల్లో అమలు చేస్తున్న అత్యాధునిక విధానాలను పరిశీలిస్తున్నాం.అన్నారు పవన్.. మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణకు తగిన ప్రాధాన్యం ఇస్తాం అన్నారు.

# తగ్గేదే లేదంటున్న ఇరాన్

- ఇజ్రాయిల్, అమెరికాలకు దీటుగా జవాబు
- మిస్పైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్
- చైనా సహకారంతోనే అంటూ..అంతర్జాతీయ కథనాలు

**టెహ్రాన్,మార్చి5 వెలుతురు:**
ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను



సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్–చైనా ఒప్పందం చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979–1989 కాలంలో తొలిసారి ఆయుధాలు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనా ఆయుధ విక్రయాలను మరింత నియంత్రించాయి.

## పెట్రో భారం తప్పదా...

**న్యూఢిల్లీ, మార్చి5 ( వెలుతురు):**




అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడి చేస్తోంటే.. ప్రతిగా ఇరాన్ సైతం అమెరికా స్థావరాలున్న గల్ఫ్ దేశాలపై క్షిపణులతో దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధిలో రవాణాకు ఆటంకాలు ఏర్పడం వల్ల భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలపైనా ప్రభావం చూపుతుంది. ఈ ప్రభావంతో చమురు ధర పెరుగుతుండటంతోపాటు ఇతర వస్తువుల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది.అమెరికా వెస్ట్ టెక్సస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర 3.19 శాతం పెరిగి 67.29డాలర్లకు చేరింది. బ్రెంట్ క్రూడ్ 72.87 డాలర్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ధర బ్యారెల్ కు 100 డాలర్లను తాకుతుందని బార్ క్లేస్ బ్యాంక్ అంచనా వేసింది. ధర ఈ స్థాయికి చేరితే మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధర రూ. 10వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.భారతదేశ ముడి చమురు అవసరాల్లో 88శాతం దిగుమతులే తీరుస్తున్నాయి. మనదేశం రోజుకు 5.5. మిలియన్ బ్యారెళ్ల చమురును వాడుతుంది. ఇందులో రెండు మిలియన్ బ్యారెళ్లు హార్మూజ్ జలసంధి మీదుగానే వస్తోంది. క్రూడ్ ధర ఒక్క డాలర్ పెరిగినా.. ఏటా ప్రభుత్వంపై రూ.13వేల కోట్ల భారం పడుతుంది. గత ఏడాది మన దేశం 160 బిలియన్ డాలర్ల విలువైన క్రూడ్ ను కొనుగోలు చేసింది.ఇంధన ధరల వల్ల ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు కరెంట్ అకౌంట్ లోటు ఎగిసే అవకాశం ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్ వద్ద 76 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 77డాలర్లకు చేరువైనా.. దేశీయంగా పెట్రోల్, డీజిల్ రిటెయిల్ ధరలు సమీపకాలంలో పెరగకపోవచ్చునని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే.. హార్మూజ్ జలసంధిలో రవాణా బంద్ అయితే భారత దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగే చాన్స్ ఉందని తెలుస్తోంది.డీజిల్ తో పాటు వంట నూనెలపైనా యుద్ధం ప్రభావం పడుతుంది. 16 మిలియన్ టన్నుల వంట నూనె దిగుమతుల్లో పొద్దుతిరుగుడు పువ్వు నూనెవాటా 20శాతం. రష్యా, యుక్రెయిన్, అర్జెంటీనా నుంచి ఈ దిగుమతులు ఎర్ర సముద్రం అవల నుంచి తీసుకురావాలంటే ఎక్కు వ్యయాలు అవుతాయి. యుద్ధం మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగితే ఎరువుల ధరలుసైతం పెరిగే అవకాశం ఉంది. జూన్ లో ఖరీఫ్ సీజను ప్రారంభం కావడానికి ముందు డీఏపీ, ఎస్ఎస్‌పీ ఎరువుల తయారీలో కీలకమైన సల్ఫర్, సల్ఫ్యూరిక్ యాసిడ్ సరఫరా పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత సల్ఫర్ దిగుమతుల్లో ఖతార్, యూఏఈ, ఒమన్ కు 76శాతం వాటా ఉంది.

## జాతీయ రాజకీయాల్లోకి నితీష్

**పాట్నా, మార్చి5 ( వెలుతురు):**



బీహార్ రాజకీయాల్లో పెను మార్పు వస్తుందని చర్చ జరుగుతోంది. నితీష్ కుమార్ ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగి రాజ్యసభలోకి ప్రవేశించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఆయన కుమారుడు నిశాంత్ కుమార్ ఉప ముఖ్యమంత్రి అవుతారన్న ప్రచారం జరుగుతోంది. ఈ సందర్భంలో, భారతీయ జనతా పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఒకరు బీహార్ ముఖ్యమంత్రి కావచ్చని తెలుస్తోంది.నిన్నటి వరకు నిశాంత్ కుమార్ రాజ్యసభలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభిస్తారని వార్తలు వచ్చాయి. రాజ్యసభకు నిశాంత్ పేరు దాదాపుగా ఖరారు అయిందని కూడా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు, జెడియు యాక్టింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఢిల్లీ నుండి పాట్నాకు బయలుదేరడంతో, నితీష్ కుమార్ రాజ్యసభకు పోటీ చేస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఢిల్లీ రాజకీయాల వైపు తిరిగి రాజ్యసభ సభ్యుడైతే, బీహార్‌లో ముఖ్యమంత్రి పదవి ఖాళీ అవుతుంది. దీంతో భారతీయ జనతా పార్టీ తన సొంత పార్టీ నేతను ముఖ్యమంత్రిగా నియమించుకునే అవకాశం లభిస్తున్నట్లయింది.ఇదిలావుంటే, బీహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. జేడీయూ రెండు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. నితీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నికయ్యే అవకాశం ఉందని ఇప్పుడు చర్చ జరుగుతోంది. రేపు జేడీయూ శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఈ ప్రధాన మార్పుపై చర్చించే అవకాశం ఉందని భావిస్తున్నారు. నితీష్ కుమార్ కేంద్రంలో ప్రధాన పాత్ర పోషించడానికి అంగీకరిస్తే, బీహార్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం బీజేపీ బలమైన వాదనను వినిపిస్తుంది. సంఖ్యాపరంగా ఔఅం సంకీర్ణంలో బీజేపీ అతిపెద్ద పార్టీ, ముఖ్యమంత్రి పదవి కోసం బలంగా ఉంది.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అఖండ విజయం సాధించింది. రాష్ట్ర శాసనసభలో 200 సీట్ల మార్కును సునాయాసంగా దాటింది. ఎన్డీయే కూటమి ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను తమ నాయకుడిగా బరిలోకి దిగింది. ఆ వ్యూహం భారీ మెజారిటీతో ఫలించింది. భారతీయ జనతా పార్టీ 89 స్థానాలను గెలుచుకుని రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. దాని కీలక మిత్రపక్షమైన జనతాదళ్ (యునైటెడ్) స్థానాలతో ఆ తర్వాతి స్థానంలో నిలిచింది. ఇది ఎన్డిఎ అధికారాన్ని బలోపేతం చేసింది.కూటమిలోని ఇతర భాగస్వాములు కూడా నిర్ణయాత్మక ఫలితాలను సాధించారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 19 స్థానాలను గెలుచుకుంది. కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామ్ మోర్చా (లౌకిక) ఐదు స్థానాలను గెలుచుకుంది. అదే సమయంలో, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా నాలుగు స్థానాలను గెలుచుకుంది.

## ఏలూరు నగరంలో కార్డన్ అండ్ సెర్చ్

**ఏలూరు మార్చి5 ( వెలుతురు):**




ఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా ఏలూరులో భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ను పోలీస్ మరియు ఈగల్ టీమ్ సభ్యులు ఉమ్మడిగా ఏలూరు వై ఎస్ ఆర్, కాలనీ లో నిర్వహించారు. వైఎస్ఆర్ కాలనీ, పోనంగి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ శాఖ, ఈగల్ టీమ్ విభాగానికి చెందిన సుమారు 50 మంది సిబ్బంది ఈ ఆపరేషన్లో పాల్గొన్నారు.. గురువారం తెల్లవారుజాము నుండే ఆయా ప్రాంతా లను చుట్టు ముట్టి ప్రతి ఇంటిని మరియు అనుమానాస్పద ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సత్యనారాయణ 1 టౌన్ సిఐ, అశోక్ కుమార్ 2 టౌన్ సిఐ, కోటే శ్వరరావు 3 టౌన్ సిఐ, ఈగల్ టీమ్ ఆర్.ఎస్. ఐ ఉదయ భాస్కర్, నలుగురు నలుగురు సబ్ ఇన్స్పెక్టర్లు , ఈగల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా సరైన పత్రాలు లేని 14 మోటార్ సైకిళ్ల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ?? గంజాయి నిల్వలు, అక్రమ రవాణా మరి యు ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడే అనుమా నితులపై నిఘా పెంచారు. తనిఖీల అనంతరం అధికారులు స్థానిక ప్రజలతో మాట్లాడి పలు కీలక సూచనలు చేసారు. మత్తు పదార్థాల అనర్థాలు గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల యువత భవి ష్యత్తు నాశనమ వుతుందని, అటువంటి అసాంఘిక కార్యక లాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# యుద్ధం ఖర్చురోజుకు 7 వేల కోట్లు

**న్యూయార్క్, మార్చి5 ( వెలుతురు):**




అమెరికా?ఇరాన్ ఘర్షణలు పశ్చిమాసియాలో యుద్ధ ఆందోళనలను పెంచుతున్నాయి. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం.. మార్చి 3వ తేదీనాటికి తీవ్రరూపం దాల్చింది. ఇరాన్ సుప్రీం లీడర్ మరణించినా ఇరాన్ పోరాటంలో వెనక్కు తగ్గడం లేదు. ప్రతీకార దాడులు ఉధృతం చేసింది. దీంతో ఈ యుద్ధం నాలుగు వారాలు కొనసాగే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు.ఫిబ్రవరి 28, 2026న అమెరికా పరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో అమెరికా ఇరాన్‌పై యుద్ధం ప్రకటించింది. ఇక ఇజ్రాయెల్ ఆపరేషన్ లయన్ రోర్ పేరుతో ఇరాన్ లక్ష్యాలపై గగన, భూ, సముద్ర దాడులు చేసింది. ఇరాన్‌కు చెందిన 11 నౌకలు ధ్వంసమయ్యాయి. ఇరాన్ అణు కార్యకలాపాలను ఆపమని ట్రంప్ హెచ్చరించగా, ఇరాన్ గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్ స్థావరాలపై ప్రతీకార దాడులు చేసింది.అమెరికా 20కి పైగా ఆయుధ వ్యవస్థలు ఉపయోగిస్తోంది, యుఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి వాహక నౌకలు మోహరించింది. ఇరాన్ హెజ్‌బొల్లా, ఇరాక్ మిలీషియాతో కలిసి డ్రోన్, క్షిపణి దాడులు చేస్తోంది. అమెరికా వైపు 6 మంది సైనికులు మరణించారు, మూడు విమానాలు కూలాయి.యుద్ధం ప్రారంభించి5న తొలి 24 గంటల్లో అమెరికా 779 మిలియన్ డాలర్లు (సుమారు రూ.7 వేల కోట్లు) ఖర్చు చేసింది. ముందస్తు యుద్ధ నౌకల మోహరింపునకు మరో 630 మిలియన్ డాలర్లు అంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. ఇజ్రాయెల్ మద్దతుకు 21.7 బిలియన్, ఇతర ఆపరేషన్లకు 9?12 బిలియన్ డాలర్లు వెచ్చించింది. మొత్తం 31?33 బిలియన్ డాలర్లు ఖర్చు చేసింది(ట్రంప్ నాలుగైదు వారాలు యుద్ధం కనొసాగుతుందని ప్రకటించారు. అవసరమైతే భూదాడులు చేస్తామని ప్రకటించారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ అమెరికాకు మద్దతు ప్రకటించాయి. అయితే అమెరికా వద్ద క్షిపణి రక్షణ వ్యవస్థలు పరిమితం, ఉక్రెయిన్, ఆసియాకు పంపించారు. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగితే నష్టాలు పెరిగి రక్షణ బడ్జెట్ 1.5 ట్రిలియన్ డాలర్లకు పెరగవచ్చు.ఆయుధ నష్టాలు, సాంకేతిక లోపాలు ఆందోళనకరం. ఇరాన్ సైప్రస్, గల్ఫ్ లక్ష్యాలపై దాడులు పెంచుతోంది. జెనీవాలో పరోక్ష చర్చలు జరుగుతున్నా, యుద్ధం అనివార్యమని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలం కొనసాగే అవకాశం అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ పెట్టిన అణుచిచ్చు.. నాలుగు రోజులుగా గల్ఫ్ దేశాలను దహించి వేస్తోంది. మొన్నటి వరకు కలిసి ఉన్న దేశాలు ఇప్పుడు పరస్పర దాడులతో ఆందోళన చెందుతున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమాలు ఆపాలని డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్ సుప్రీం లీడర్ హయతుల్లా ఖమేనీ మరణించాడు. దీంతో ఇరాన్ ప్రతిదాడులు చేస్తోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు, ఇజ్రాయెల్‌ను టార్గెట్ చేసింది. దీంతో అమెరికా అప్రమత్తమైంది. ఈ యుద్ధం ఇప్పుడే ముగియదని మరో నాలుగు నుంచి ఐదు వారాలు కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపకపోవటం, అమెరికా ఆస్తులను లక్ష్యంగా చేసుకునే సామర్థ్యం గల క్షిపణులను కలిగి ఉంచటంతో ఈ దాడులు తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. మునుపటి హెచ్చరికలను ఇరాన్ నిర్లక్ష్యం చేసినందుకు దాని మిసైల్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడమే ప్రధాన లక్ష్యమని ట్రంప్ హెచ్చరించారు.ఇరాన్ అణ్వాయుధాల కార్యక్రమాన్ని పూర్తిగా అంగీకరించడం లేదని, దాని కొనసాగడం ప్రపంచ భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతోందని ట్రంప్ వాదించారు. ఇరాన్ దగ్గర అమెరికా స్థావరాలు, ఆర్థిక మూలాలపై దాడి చేసే దీర్ఘ పరిధి క్షిపణులు ఉన్నాయని, వాటిని నాశనం చేయడమే ఈ ఆపరేషన్ ఉద్దేశమని చెప్పారు. ఇరాన్‌కు ఇచ్చిన మునుపటి హెచ్చరికలను బేఖాతరుగా పట్టించుకోవడం ఈ దీర్ఘకాల దాడులకు కారణమని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత దాడులు మరో నాలుగు నుంచి ఐదు వారాలు పరిమితి లేకుండా సాగుతాయని అమెరికా రక్షణ మంత్రి కూడా ప్రకటించారు. ఇప్పటికే ఇరాన్‌లో 200 మంది మరణించినా, ఇరాన్ రిపబ్లిక్ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ), మిలిటరీ దళాలు ఆయుధాలు వదలితే క్షమించి వదిలేస్తామని ట్రంప్ పిలుపునిచ్చారు. లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని, దౌత్య మార్గాలు తెరిచే ఉన్నా సైనిక చర్యలు ప్రధానమని చెప్పారు. అమెరికా సైనికుల్లో కొందరు మరణించినా యుద్ధం ముందుకే సాగుతుందని ఆయన ధైర్యంగా ప్రకటించారు.ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ, మాజీ ప్రధాని మరణాల తర్వాత అమెరికా?ఇజ్రాయెల్ సంయుక్త దాడులు బాలిస్టిక్ మిసైల్ కేంద్రాలు, అణు స్థావరాలపై బిట్ స్టెల్త్ బాంబర్లతో జరుగుతున్నాయి. ఇరాన్ ప్రతిదాడులు యూఏఈ, ఖతార్‌లోని అమెరికా బేస్‌లపై కురిపించగా, మూగ్గురు అమెరికన్ సైనికులు మరణించారు. ఈ ఆపరేషన్ ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పూర్తిగా బలహీనపరచడానికి రూపొందించబడిందని అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది.ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ భద్రతకు హెచ్చరిక సంకేతాలు ఇస్తోందని ట్రంప్ వాదనలు సూచిస్తున్నాయి. మిసైల్ వ్యవస్థ ధ్వంసం ద్వారా ఇరాన్ ప్రాంతీయ ఆధిపత్యాన్ని అరికట్టాలనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. దీర్ఘకాల దాడులు మధ్యప్రాచ్య ఆర్థిక వ్యవస్థలు, చమురు ధరలను ప్రభావితం చేస్తాయి. ఓమాన్ మధ్యవర్తిత్వంతో జెనీవాలో జరిగే చర్చలు సఫలమైతే యుద్ధం ఆగే అవకాశం ఉంది. మరోవైపు రష్యా, చైనా దాడులను వెంటనే ఆపమని పిలుపునిచ్చాయి. యూరోపియన్ యూనియన్ శాంతి చర్చలకు మద్దతు తెలపడంతోపాటు అణు అంబాగోచా భయం వ్యక్తం చేసింది.

# గల్ఫ్ దేశాల్లో 15 లక్షల మంది తెలంగాణ వాసులు..

**హైదరాబాద్, మార్చి5 ( వెలుతురు):**



ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడులు.. వీటికి ప్రతీకారంగా గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో మిడిల్ ఈస్ట్‌లో తీవ్ర యుద్ధ వాతావరణం నెలకొంది. సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన తర్వాత ఇజ్రాయెల్, అమెరికా బెదిరింపులకు ఇరాన్ ఏమాత్రం లొంగడం లేదు. దీంతో పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే గల్ఫ్ దేశాల్లో ఉన్న తమ వారు ఎలా ఉన్నారోనని రాష్ట్రంలోని వారి కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. తెలంగాణ నుంచి లక్షలాది మంది జనం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి పనిచేస్తున్నారు. ఇక్కడ చేయడానికి పనుల్లేక, చేసిన పనులకు సరైన డబ్బులు రాకపోవడంతో.. విదేశాలకు వెళ్లి కష్టపడితే ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో చాలా మంది వెళ్తున్నారు. అక్కడికి వెళ్లిన వారు బాగా సంపాదిస్తుండటంతో ఫ్రెండ్స్, కుటుంబ సభ్యులు, తెలిసిన వాళ్లు కూడా ఆయా దేశాలకు వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇరాన్, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, ఒమన్, ఖతార్, కువైట్ వంటి దేశాల్లో భారీ సంఖ్యలో భారత్ నుంచి వెళ్లిన వాళ్లు ఉన్నారు. అందులో ఒక్క తెలంగాణ నుంచే దాదాపు 15 లక్షల మంది ప్రజలు ఈ గల్ఫ్ దేశాల్లో రకరకాల పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంతో అక్కడ ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితి ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారింది.అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై యుద్ధం ప్రకటించగా.. ఈ దాడులు మొత్తం గల్ఫ్ దేశాలకు అంటున్నాయి. దీంతో ఆయా దేశాల్లో ఉన్న తెలుగువారి భద్రతపై తెలుగు రాష్ట్రాల్లోని కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇక తెలంగాణ నుంచి గల్ఫ్ దేశాల్లో 15 లక్షల మంది తెలంగాణవాసులు ఉండగా.. అందులో 9 లక్షల మంది ఉత్తర తెలంగాణకు చెందినవారే ఉండడం గమనార్హం. ఇక సౌదీ అరేబియా, దుబాయ్, షార్జా, అబుదాబీ, ఒమన్, ఖతార్, బహ్రెయిన్, కువైట్ దేశాల్లో మొత్తంగా 90 లక్షల మంది భారతీయులు ఉండగా.. అందులో 15 లక్షల మంది తెలంగాణ, మరో 15 లక్షల మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఉన్నారని ప్రభుత్వం అంచనా వేస్తోంది.ఇక ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 2.5 లక్షల మంది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మరో 2 లక్షల మంది.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 1.5 లక్షల మంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి జీవిస్తున్నారు. ఇక సిద్దిపేట జిల్లాకు చెందిన 15 వేల మంది పలు రకాల పనులు చేస్తున్నారు. ఒక్క ఇజ్రాయెల్‌లోనే నిజామాబాద్ జిల్లా నుంచి 700 మంది పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారు యూఏఈ, ఒమన్ వంటి దేశాల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు.ఇజ్రాయెల్, అమెరికా దేశాలపై కోపంతో.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ సైన్యం క్షిపణి, డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. దీంతో ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లోని చాలా కంపెనీల్లో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే గత రెండు రోజులుగా వలస కార్మికులు మొత్తం బంకర్లలోనే తలదాచుకుంటున్నారు. నిత్యం సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం వరకు బాంబుల శబ్దాలు దద్దరిల్లిపోతున్నాయని.. బంకర్లలో దాక్కొని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నట్లు అక్కడి ఉన్నవారు తమ కుటుంబ సభ్యులకు చెబుతున్నారు. వారు అక్కడ క్షేమంగానే ఉన్నట్లు చెప్పినా.. ఇక్కడ ఉన్న వారు మాత్రం భయం గుప్పిట్లోనే జీవిస్తున్నారు.మరోవైపు.. ఇప్పటికే గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇక మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు వలస కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి వారికి ధైర్యం చెబుతున్నారు. ప్రభుత్వం తరఫున చేయాల్సిన సాయాన్ని చేస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాల్లో ఉన్నవారిని రక్షించేందుకు అన్ని చర్యలు చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా వెల్లడించారు.మరోవైపు.. గల్ఫ్ కార్మికుల సమాచారం తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ టోల్‌ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. అబుదాబీ (యూఏఈ) టోల్‌ఫ్రీ నంబర్ 800-46342.. వాట్సాప్ +971543 090571.. కువైట్ +96565 501946.. బహ్రెయిన్ 00973-39418071.. మస్కట్ (ఒమన్) 800 71 234.. జోర్డాన్ 00962 770422 276.. బాగ్దాద్ (ఇరాక్) +964 771 651 1185.. టెహ్రాన్ (ఇరాన్) +9891 281 09115.. సౌదీ అరేబియా 00 966 114 884 697.. దోహా (ఖతార్) 00974 5564 7502.. పాలస్తీనా +970 592916418 నంబర్లకు సంప్రదించి తమ వారి క్షేమ సమాచారం తెలుసుకోవచ్చని సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య.. గల్ఫ్ కార్మికుల కోసం కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. కార్మికులు 87126 59700, 87126 59821 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

### తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ ప్రభుత్వం కంట్రోల్ రూంను ఏర్పాటు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో తెలంగాణ ప్రజల భద్రత కోసం దీన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. విదేశాంగ శాఖతో పాటు ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో తెలంగాణ భవన్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నారు. విదేశాల్లోని తెలంగాణవారికి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, ఎమర్జెన్సీ ఎదురైతే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని తెలిపారు. 24 గంటల పాటు 9871999044, 58322143, 991014749, 9643723157 నంబర్లను అందుబాటులో ఉంచారు.


## ప్రాణం మీదకు వస్తున్న అల్లం వెల్లుల్లి పేస్ట్...

**హైదరాబాద్, మార్చి5 ( వెలుతురు):**



హైదరాబాద్‌లో పెద్ద మొత్తంలో కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. ఇది ఆరోగ్యానికి ఎంతో ప్రమాదామని చెప్తున్నారు. కల్తీ వెల్లుల్లి-అల్లం పేస్ట్ ఎక్కువగా తింటే హానికరమైన ప్రభావాలు ఉంటాయని అంటున్నారు. అయితే దీని గురించి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతుంది. దీనిని ఎక్కువగా తింటే.. అవయవాలు కుళ్లిపోతాయంటూ చెప్తున్నారు. మరి దీనిలో వాస్తవమెంతో చూసేద్దాం. హైదరాబాద్?లో తాజాగా నాలుగు వేల కిలోగ్రాముల కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. నివేదికల ప్రకారం హైదరాబాద్ పోలీసులు ఎంఎస్ మక్త రైల్వే గేట్ సమీపంలో ఆకస్మిక దాడి నిర్వహించి.. ఒక కంటైనర్‌లో అపరిశుభ్రంగా నిల్వ చేసిన అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను కనుగొన్నారు. ఈ కేసుకు సంబంధించి 21 ఏళ్ల వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. ఈ కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ మీ ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో.. దాని వల్ల ఏ అవయవాలు ఎక్కువగా ప్రభావితమవుతాయో చూసేద్దాం.వంటగదిలో రోజూ ఉపయోగించే అల్లం-వెల్లుల్లి పేస్ట్ కల్తీ అయితే.. అది తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాన్ని కలిగిస్తుంది. చెన్నైలోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో నమోదైన డైటీషియన్ దీపలక్ష్మి ప్రకారం.. ఈ పేస్ట్ పరిమాణాన్ని పెంచడానికి పిండి లేదా కార్న్‌ఫ్లోర్‌ను కలుపుతారు. దానిని తాజాగా కనిపించేలా చేయడానికి, ఎక్కువసేపు ఉంచడానికి కృత్రిమ రంగులు, సంరక్షణకారులు కూడా కలుపుతారు. కొన్ని సందర్భాల్లో పాత లేదా చెడిపోయిన అల్లం, వెల్లుల్లిని కూడా ఉపయోగిస్తారు.జూలై 2025లో ఇలాంటిదే ఒక కేసు నమోదైంది. అక్కడ ఆహార భద్రతా అధికారులు కొన్ని ఫుడ్స్?లో టైటానియం డయాక్సైడ్, మోనోసిట్రేట్ వంటి హానికరమైన కెమికల్స్ గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం.. ఆహార ఉత్పత్తిలో ఇటువంటి పదార్థాల వాడకం నిషేధం. దర్యాప్తులో రంగును పెంచడానికి ఉపయోగించే పెద్ద మొత్తంలో టైటానియం డయాక్సైడ్, మోనోసిట్రేట్, పసుపు పొడిని స్వాధీనం చేసుకున్నారు.ఈ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తీసుకోవడం వల్ల గ్యాస్, అసిడిటీ, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలిక వినియోగం కాలేయం, మూత్రపిండాలను కూడా ప్రభావితం చేస్తుంది. రసాయన కల్తీ కొంతమందిలో అలెర్జీలు, చర్మ సమస్యలు లేదా శ్వాసకోశ సమస్యలను కూడా కలిగిస్తుంది. అలాగే కల్తీ అల్లం, వెల్లుల్లి సహజ ప్రయోజనాలను తగ్గిస్తుంది. ఇంట్లోనే కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్?ను గుర్తించేందుకు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. పేస్ట్ ముదురు లేదా రంగు మారకుండా లేత ఐవరీ రంగులో ఉండాలి. ఇది బూజు, బూజు లేదా దుర్వాసన లేకుండా ఉండాలి. ఆకృతి మృదువుగా, స్థిరంగా ఉండాలి. సువాసన ఘాటుగా ఉండాలి. తాజా అల్లం, వెల్లుల్లి వాసన ఇవ్వాలి. రుచి చేదుగా లేదా పాతదిగా ఉండకూడదు. ప్యాక్ చేసిన ఉత్పత్తిని కొనుగోలు చేసేటప్పుడు.. పదార్థాల జాబితాను తప్పకుండా చదవాలి. స్వచ్ఛమైన పేస్ట్‌లో ప్రధానంగా అల్లం, వెల్లుల్లి ఉండాలి. కృత్రిమ రంగులు లేదా సంరక్షణకారులను తక్కువగా జోడించాలి.

# డమ్మీలుగా మారిన డీసీసీలు



**హైదరాబాద్, మార్చి5( వెలుతురు):**
డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల సందర్భంగా చోటు చేసుకున్న ఒక వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శిక్షణ ముగింపు కార్యక్రమం రోజు ఏకంగా 8 మంది మంత్రులు, ఎమ్మెల్యేల తీరుపై డీసీసీ ప్రెసిడెంట్‌లు రాహుల్ గాంధీ ముందు గొంతెత్తడం హాట్ టాపిక్ అవుతోంది. ఈ వ్యవహారాన్ని పార్టీ అగ్రనాయకత్వం సీరియస్‌గా తీసుకుందట. సమస్యను సాల్వ్ చేయాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు బాధ్యతలు అప్పగించారట. ఆ 8 మంది ఎమ్మెల్యేలు ఎవరనేది ఒకవైపు గోప్యంగా ఉంచుతూ..ఈ ఇష్యూను సైలెంట్‌గా సెటిల్ చేయాలని పీసీసీ చీఫ్ ప్రయత్నం చేస్తున్నారట. డీసీసీలు రాసిన ఫిర్యాదు లేఖలు కూడా బయటకు రాకుండా మ్యానేజ్ చేశారట పీసీసీ చీఫ్.ప్రస్తుతం ఉన్న డీసీసీల నియామకం మూడు నెలలు క్రితం జరిగింది. ఉన్న డీసీసీలలో ఎక్కువ మంది కొత్త వారే. దీంతో పలువురు ఎమ్మెల్యేలు డీసీసీ ప్రెసిడెంట్లను లైట్ తీసుకుంటున్నారట. మరోవైపు డీసీసీలను ఫుల్ పవర్ ఫుల్ చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. దీంతో కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు జీర్ణించుకోలేకపోతున్నారట. తాము అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉంటే..డీసీసీల పెత్తనం ఏంటనే ధోరణిలో ఉన్నారట పలువురు ఎమ్మెల్యే, మంత్రులు.ఈ మధ్య మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పార్టీ బీ-ఫామ్‌ల విషయంలో కొన్నిచోట్ల పెద్ద వివాదమే చోటు చేసుకుంది. డీసీసీ అధ్యక్షుల ఇన్వాల్వ్‌మెంట్ లేకుండా ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జ్‌లే టికెట్లు పంచేశారట. డీసీసీల ప్రెసిడెంట్లతో తెల్ల కాగితాల మీద సంతకాలు తీసుకున్నారట. ఇదంతా అవమానకరంగా భావించిన డీసీసీలు..ఇదే విషయాన్ని శిక్షణా తరగతుల సందర్భంగా రాహుల్ ముందు గొంతెత్తారట. పార్టీ అధిష్టానం ఒకవైపు డీసీసీలు ఫుల్ పవర్ ఫుల్ అని చెబుతుంటే..క్షేత్రస్థాయిలో తమ పరిస్థితి పూర్తి డమ్మీగా మారిందని వాపోయారట. తమ సమస్యలను గొంతెత్తేందుకు కోఆర్డినేషన్ ఫోరం ఏర్పాటు చేసుకోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. కోఆర్డినేషన్ ఫోరం ఆధ్వర్యంలో తమకు ఎక్కడెక్కడ ఇబ్బందులు ఎదురవుతున్నాయనే విషయాలను స్వయంగా రాహుల్ గాంధీ ముందే గొంతెత్తారట.డీసీసీల ఫిర్యాదుపై రాహుల్ కూడా స్పందించి..సమస్యను పరిష్కరించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదేశించారట. పార్టీ ఫస్ట్..ఆ తర్వాతే ఎవరైనా అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని ఆదేశించారట. దీంతో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రంగంలోకి దిగారు. ఫిర్యాదు చేసిన డీసీసీల పేర్లు గోప్యంగా ఉంచుతున్నా గాంధీ భవన్ సర్కిల్స్‌లో కొందరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డికి వరంగల్ ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ మధ్య పొసగడం లేదట. ఇక్కడ డీసీసీకి మంత్రికి ఉప్పు-నిప్పులా పరిస్థితి ఉందట.నారాయణపేట్ డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరికి పడటం లేదట. డీసీసీని మంత్రి వాకిటి పరిగణలోకి తీసుకోవడం లేదట. ఇక నల్లగొండ డీసీసీ ప్రెసిడెంట్ పున్నా కైలాష్ నేత, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. మంత్రులే ఈ విధంగా ఉండటంతో..ఎమ్మెల్యేలు కూడా డీసీసీలను చాలా చీప్‌గా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారట. దీంతో అందరూ ఒక ప్లాట్ ఫామ్‌గా డీసీసీల కో-ఆర్డినేషన్ ఫోరం ఏర్పాటు చేసుకొని..తమ హక్కుల కోసమంటూ గళం ఎత్తుతున్నారు.ఈ వ్యవహారం చినికి, చినికి గాలి వానలా మారే ప్రమాదం ఉండటంతో.. దీన్ని మొదట్లోనే సెట్ చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. అందుకే డీసీసీ అధ్యక్షులు, మంత్రులు-ఎమ్మెల్యేల మధ్య ఉన్న అభిప్రాయభేదాలకు చెక్ పెట్టేందుకు పీసీసీ చీఫ్ డిస్కషన్స్ స్టార్ట చేశారట. సాధ్యమైనంత త్వరలో ఫిర్యాదులు వచ్చిన ఎనిమిది మందిని, ఫిర్యాదు చేసిన డీసీసీలతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి..వివాదానికి ఎండ్ కార్డ్ వేయాలని చూస్తున్నారట. పీసీసీ చీఫ్ చేసే ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి.

# అర్జున్ టెండూల్కర్ వివాహం

**- హాజరైన లోకేశ్,బ్రాహ్మణి దంపతులు**



**ముంబై,మార్చి5( వెలుతురు):**
మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణితో కలిసి హాజరయ్యారు. వీరిని సచిన్ టెండూల్కర్ కుటుంబం సాదరంగా స్వాగతించింది. అనంతరం.. ఈ కార్యక్రమానికి హాజరైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీతో లోకేశ్, బ్రాహ్మణిలు మాట్లాడారు. వివాహ వేడుకలో పాల్గొనడం కోసం లోకేశ్ దంపతులు గురువారం ఉదయం ముంబైకి బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ దంపతులు నవ వధూవరులైన అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌లను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. మాజీ క్రికెటర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కలిసి ఈ వేడుకను మరింత వైభవంగా మార్చారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అర్జున్ - సానియాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.వీరితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు.

# ఖమేనీ మృతికి భారత్ సంతాపం

**- రాయబార కార్యాలయంలో విక్రమ్ మిస్రీ సంతకం**



**న్యూఢిల్లీ,మార్చి5( వెలుతురు):**
ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతికి భారత్ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి వెళ్లిన భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ భారత్ తరపున సంతాప సందేశాన్ని రాశారు. అనంతరం ఇరాన్ రాయబారితో మిస్రీ మాట్లాడారు. ప్రస్తుతం ఇరాన్‌లో నెలకొన్న పరిస్థితులపై వారు చర్చించారు. ఇటీవల ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు దాడిచేసి ఆ దేశపు సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హతమార్చాయి. దాంతో పొరుగు దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. దాడులు, ప్రతిదాడులతో మధ్యప్రాచ్యం దద్దరిల్లుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రపంచదేశాలకు చమురు సరఫరాలో జీవనాడి లాంటి హార్మూజ్ జలసంధిని మూసివేసింది.

# మంత్రి అనితకు అస్వస్థత...ఆందోళన లేదన్న మంత్రి



**అమరావతి, మార్చి5(వెలుతురు):**
రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అస్వస్థతకు గురయ్యారు. గురువారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఆమె కొంత అస్వస్థతకు గురయ్యారు. దీంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న వైద్యులు.. అనితకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు బీపీ అధికంగా ఉందని గుర్తించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం విజయవాడలోని ఆసుపత్రికి మంత్రి అనిత వెళ్లారు. అయితే తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై హోం మంత్రి అనిత స్పందించారు. తన ఆరోగ్యం బాగానే ఉందని స్పష్టం చేశారు. తన ఆరోగ్యంపై ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. కొద్దిపాటి అలసట కారణంగా చిన్న ఇబ్బంది కలిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగానే ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత వివరణ ఇచ్చారు.

# కుదుట పడ్డ స్టాక్ మార్కెట్లు

**- నష్టాల నుంచి స్వల్పంగా లాబాల్లోకి**

**ముంబై,మార్చి5( వెలుతురు):**
పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా గత మూడు సెషన్లలో భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం కోలుకున్నాయి. అణు ఒప్పందం విషయంలో ఇరాన్ కాస్త వెనక్కి తగ్గినట్టు ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడడం సూచీలపై పాజిటివ్ ప్రభావాన్ని చూపింది. అలాగే కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా కొన్ని సానుకూల సంకేతాలు సూచీలను లాభాల వైపు నడిపించాయి. అలాగే డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి కాస్తంత కోలుకుంది. అలాగే ఆయిల్, గ్యాస్ రంగ స్టాక్స్‌లో కొనుగోళ్లు కూడా కలిసొచ్చాయి. చివరకు సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి .గత సెషన్ ముగింపు (79,116)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 400 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో దాదాపు 1200 పాయింట్లు లాభపడి 80,303 వద్ద ఇంట్రాడే గరిష్ఠానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 811 పాయింట్ల లాభంతో 79,927 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 285 పాయింట్ల నష్టంతో 24,765 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో మాజగాన్ డాక్, నాల్కో, బ్లూ స్టార్, బీఎస్ లిమిటెడ్, పెట్రోనాట్ ఎల్ఎన్‌జీ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఆయిల్ ఇండియా, కేపీఐటీ టెక్, ఎంఫసిస్, కోఫోర్జ్, పెర్సిస్టెంట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 867 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 300 పాయింట్లు ఆర్జించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 91.60గా ఉంది.

# ఖమేనీ కోసం సీఐఏ పక్కా ప్లాన్



**బాగ్దాద్, మార్చి5( వెలుతురు):**
హ్రాన్ నగరం? ఉదయం 8గంటలకు ఆ రోజు కూడా రోజూ లాగానే నడుస్తోంది. కానీ ఓ గంటసేపట్లోనే ఊహకందని విధ్వంసం వాళ్ల కళ్లకు కనిపించింది. ఇజ్రాయెల్‌లోని 1200 మైళ్ల దూరం నుంచి వచ్చిన సూపర్ జెట్లు.. ఆ దేశ సుప్రీం లీడర్ ఖమైనీ భూగర్భ గృహాన్ని కూలచేశాయి. ఆయన్ను ఖతం చేశాయి. మిలటరీ దాడుల చరిత్రలోనే అత్యంత పకడ్బందీగా.. సంక్లిష్టంగా జరిగిన ఈ ఆపరేషన్ డికాపిటేషన్ చేశారు.. డికాపిటేషన్ అంటే శిరచ్ఛేధం. ఇక్కడ చెప్పుకోవాలంటే ఇరాన్‌ను తల లేని మొండెం చేయడమే. ఇరాన్ ఐడెంటిటీ ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమైనీ.. ఆయన్ను పడగొడితే ఇరాన్‌ను పడగొట్టినట్లే. యుద్ధమంటే వారాలు, నెలల తరబడీ సాగనవసరం లేదని నిరూపించిన ఆపరేషన్ ఇది. ఇరానీయన్ సుప్రీం లీడర్ ఖమైనీ బంకర్‌ను బద్ధలకొట్టం వెనుక.. సీఐఏ , మోసాద్ ఏళ్ల తరబడీ సాగించిన ఇంటెలెజెన్స్ ఆపరేషన్ ఉంది. ఇరాన్‌లో కమ్యునికేషన్ వ్యవస్థలను బద్ధలు కొట్టి.. అక్కడి సీసీ కేమెరాలను హ్యాక్ చేసి, తమ మనుషులను ఖమేనీ కోర్ టీమ్‌లోకి పంపించి.. శాటిలైట్ చానళ్లతో ఆనవాళ్లు రాబట్టి.. ఎయిర్ డిఫెన్స్‌ను ఏమార్చి.. 200 ఫైటర్‌జెట్లను పంపించి.. ఇలా చాలా చాలా చేసి.. ఏక్‌దమ్ ఒకేసారి నేలమట్టం చేశారు.అయతుల్లా అలీ ఖమేనీని కొన్నేళ్లుగా వెంటాడుతున్నాయి ఇజ్రాయెల్ గూఢచారులు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌ను తమ అరచేతిలోకి తెచ్చుకున్నారు. “మాకు టెహ్రాన్ నగరం మా జెరూసలేం అంత బాగా తెలుసు” అని ఒక ఇజ్రాయెల్ గూఢచారి అధికారి వ్యాఖ్యానించడం వెనుక ఉన్న అసలు రహస్యం.. టెహ్రాన్ వీధుల్లోని ట్రాఫిక్ కెమెరాలు . అవును, టెహ్రాన్ నగరంలోని దాదాపు ప్రతి ట్రాఫిక్ కెమెరాను ఇజ్రాయెల్ ఏళ్ల క్రితమే హ్యాక్ చేసింది. ఆ కెమెరాల ద్వారా వచ్చే ప్రతి దృశ్యం ఎన్‌క్రిప్ట్ చేసి మరీ నేరుగా టెల్ అవీవ్‌లోని సర్వర్లకు చేరేది. ఖమేనీ కార్యాలయం ఉన్న పాశ్చర్ స్ట్రీట్ కెమెరాను కూడా ఇజ్రాయెల్ తన ఆధీనంలోకి తీసుకోగలిగిందంటే వాళ్లు ఏ రేంజ్ లో టెహ్రాన్‌లోకి చొచ్చుకుపోయారో అర్థం చేసుకోవచ్చు. ఆ ఒక్క కెమెరా ద్వారా ఖమేనీ కదలికలను పసిగట్టేవారు. బాడీగార్డులు తమ వ్యక్తిగత కార్లను ఎక్కడ పార్క్ చేస్తారు, వారు ఏ సమయంలో విధులకు వస్తారు, వారి దినచర్య ఏమిటి అనేవన్నీ ఇజ్రాయెల్ విశ్లేషకులు కూర్చొని గమనించేవారు. ఇజ్రాయెల్ ఇంటిలెజెన్స్ ఓ సీక్రెట్ అల్గారిథమ్ ను కూడా రూపొందించింది. దీని ఆధారంగా ఖమేనీ భద్రతా సిబ్బంది అడ్రెస్‌లు వారి ఫోన్ నెంబర్లు, ప్రయాణించే మార్గాలతో డేటాబేస్ సిద్ధం అయింది. కొన్ని కోట్ల డేటా పాయింట్లు విశ్లేషించి ఖమేనీ ఎప్పుడు, ఎక్కడ, ఎవరితో సమావేశం కాబోతున్నారో గంటల ముందే పసిగట్టే స్థాయికి మొసాద్ చేరుకుంది. ఇంకోవైపు సీఐఏ తన మనుషులను ఖమేనీ కోర్ గ్రూపులో చేర్చింది. ఆ రోజు.. ఉదయం ఖమేనీ తన మిలటరీ వ్యూహకర్తలు, నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్, రాజకీయ ప్రముఖలతో పాశ్చర్ స్ట్రీట్‌లోని తన నివాసంలో సమావేశం అవుతున్నట్లు ఆ లీడ్ కూడా కన్ఫామ్ చేశారు. మోసాద్ వెంటనే ఖమేనీ ఉన్న పాశ్చర్ స్ట్రీట్ సమీపంలోని 12 మొబైల్ టవర్లనుహ్యాక్ చేసి జామ్ చేసింది. ఎవరైనా ఖమేనీ భద్రతా సిబ్బందికి ఫోన్ చేస్తే అది నిరంతరం బిజీ అని వచ్చేలా చేశారు. దీనివల్ల దాడి జరగబోతోందని ఎవరైనా హెచ్చరించాలనుకున్నా ఆసమాచారం లోపలికి వెళ్లకుండా కట్టడి చేశారు. శనివారం ఉదయం ఖమేనీ తన కార్యాలయంలో సమావేశానికి వస్తున్నట్లు ట్రాఫిక్ కెమెరాలు, సిగ్నల్ ఇంటెలిజెన్స్ ద్వారా నిర్ధారించుకున్న ఇజ్రాయెల్.. ఆపరేషన్ మొదలు పెట్టింది. దీనికి ముడంచెల వ్యూహాన్ని చేపట్టారు. ముందుగా వాళ్ల రాడార్‌లోకి డికాయ్ ఆపరేషన్ చేసి.. వాటిని కన్ఫ్యూజ్ చేశారు. పక్కనే ఉన్న సముద్రంలో నుంచి టామ్‌హాక్ క్షిపణులు వెళ్లి.. ఎయిర్‌డిఫెన్స్ ను నాశనం చేశాయి. అంతే కాదు. రాబోయే ఎయిర్ క్రాఫ్ట్‌లకు ఎయిర్ ఫీల్డ్‌ను క్లియర్ చేసి పెట్టాయి. ఆ తర్వాత ఈ-35, ఈ-22లు , ః2 స్పిరిట్ బాంబర్లు విధ్వంసం చేశాయి. దీనిపై డీటెయిల్డ్ గా ఈ కథనంలో చూడండి. ఇక ఆరోజున టామ్ హాక్‌లు ఎయిర్‌ఫీల్డ్‌ను క్లియర్ చేశాక.. 200 సూపర్‌జెట్లు టెహ్రాన్ మీదకు దూసుకెళ్లాయి. టామ్‌హాక్‌లు మిగిల్చిన పని పూర్తి చేయడం తో పాటు.. మిగిలిన లక్ష్యాలను కూల్చేశాయి. ఈ 200 సూపర్‌జెట్లు మధ్యలో ఓ స్పెషన్ స్క్వాడ్రన్ ఉంది. దాని లక్ష్యం మాత్రం అలీ ఖమైనీ అధికారిక నివాసం బైత్ రెహ్బారీ సముదాయం. ఇది బంకర్ బస్టర్ మ్యూనిషన్లతో రెడీ గా ఉంది. ఈ బంకర్ బస్టర్లు భూమిపైనే కాదు.. భూమిలోపల ఉన్న కాంక్రీట్ బిల్డింగులను కూడా చేధించి లోపలకు వెళ్లాక పేలతాయి. బైత్ రహ్బారీ సాధారణ నివాసం కాదు. ఇది బహుళ స్థాయిల భూగర్భ నిర్మాణం. డికాపిటేషన్ స్ట్రైక్‌లో ప్రధానసూత్రం ? “నాయకత్వం ఒకే చోట ఉన్నప్పుడు దాడి చేయాలి.” ఏకంగా 30 మ్యూనిషన్లను ఆ ఇంటిపై వేశారని అంచనా.. ఆ దెబ్బతో ఆ చుట్టుపక్కల చిన్నపాటి భూకంపమే వచ్చింది. ఇరాన్ సుప్రీం లీడర్.. ఆ దేశంలోని ముఖ్యమైన మిలటరీ, రాజకీయ నాయకత్వం భూమి పొరల్లో కలిసిపోయారు. అతను ఆ సమయంలో లెవల్-2 బంకర్‌లో కాకుండా కాస్త పైన ఉన్న బంకర్‌లో ఉండటం కూడా ఇజ్రాయెల్. యుఎస్‌కు కలిసొచ్చింది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం: ఇప్పటి యుద్ధం కేవలం బాంబుల గురించి కాదు.ఇది డేటా గురించి.. అల్గారిథమ్స్ గురించి.. తక్షణ తీసుకోవలసిన నిర్ణయాల గురించి.. చూశారుగా మోస్సాద్, సీఐఏ ఎంత షార్ప్‌గా ప్లాన్ ఎగ్జిక్యూట్ చేశాయో.. ఓ వెబ్ సిరీస్ తీసేంత మెటీరియల్ ఉంది. త్వరలో ఎలాగో ఇవి డాక్యుమెంటరీలుగా వస్తాయి.

# స్మార్ట్ ఫోన్ తో జనాభా గణన





**హైదరాబాద్, మార్చి5( వెలుతురు):**
భారతదేశ పరిపాలనా చరిత్రలో అత్యంత కీలకమైన జనాభా గణన ప్రక్రియ ఈసారి సరికొత్త రూపు సంతరించుకోబోతోంది. తెలంగాణ ఈ బృహత్తర కార్యక్రమానికి సర్వసన్నద్ధమైంది. దశాబ్దాలుగా కాగితం, కలంతో సాగుతున్న ఈ సంప్రదాయ ప్రక్రియ, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ అప్లికేషన్ల ద్వారా డిజిటల్ రూపంలోకి మారుతోంది. మే 11 నుంచి జూన్ 9 వరకు జరగనున్న ఈ తొలి దశ గణన కేవలం అంకెలను సేకరించడం మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు ఒక దిక్సూచిగా మారనుంది.జనగణనలో భాగంగా మే 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు, కట్టడాల వివరాలను నమోదు చేస్తారు. ప్రభుత్వం నియమించిన గణకులు ప్రతి ఇంటికీ వెళ్లి, ఆ ఇంటి రకం, వసతులు, ఇతర మౌలిక సదుపాయాల వివరాలను సేకరిస్తారు. మారుమూల గిరిజన తండాల నుంచి హైటెక్ సిటీలోని బహుళ అంతస్తుల భవనాల వరకు ఏ ఒక్క కట్టడాన్ని వదలకుండా లెక్కించాలని ప్రభుత్వం కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది.ఈసారి జనగణనలో ప్రధాన ఆకర్షణ డిజిటల్ విధానం. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోని వివరాలను నేరుగా మొబైల్ యాప్‌లో నమోదు చేస్తారు. దీనివల్ల సమాచారం సేకరించిన వెంటనే సర్వర్‌లోకి చేరుతుంది, తద్వారా గతంలో ఎదురైన డేటా ఎంట్రీ జాప్యం, తప్పులకు ఆస్కారం ఉండదు. ఆధునిక యుగంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం ‘సెల్ఫ్-ఎన్యూమరేషన్’ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తోంది. మే 11 కంటే 15 రోజుల ముందు నుంచే పౌరులు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఇది విద్యావంతులు, పట్టణ వాసులకు సమయం ఆదా చేయడమే కాకుండా, గోప్యతను కూడా కాపాడుతుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఎన్యూమరేటర్లకు యాప్ వాడకంపై, డేటా సెక్యూరిటీపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా భౌగోళిక సరిహద్దులను ముందే ఖరారు చేశారు.జనాభా గణన కేవలం జనాభాను లెక్కించడం మాత్రమే కాదు. ఇది ఒక రాష్ట్ర ఆర్థిక, సామాజిక స్థితిగతులను ప్రతిబింబిస్తుంది. డిజిటల్ డేటా వల్ల రాష్ట్రంలో ఎన్ని పేద కుటుంబాలు ఉన్నాయి, తాగునీరు, గ్యాస్ కనెక్షన్ వంటి సదుపాయాలు ఎంత మందికి అందుతున్నాయి అనే అంశాలపై కచ్చితమైన అంకెలు వస్తాయి.

దీనివల్ల సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చు. జనాభా నిష్పత్తిని బట్టి నిధుల కేటాయింపు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల్లో ఈ గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయి. గతంలో ఫలితాలు రావడానికి ఏళ్లు పట్టేది. ఇప్పుడు డిజిటల్ విధానం వల్ల కొద్ది నెలల్లోనే ప్రాథమిక నివేదికలు సిద్ధమయ్యే అవకాశం ఉంది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ డిజిటల్ జనగణన విజయవంతం కావాలంటే పౌరుల సహకారం అత్యంత అవసరం. తప్పుడు సమాచారం ఇవ్వకుండా, గణకులకు సహకరిస్తేనే రాష్ట్ర ప్రగతికి బాటలు పడతాయి. సాంకేతికతను సామాజిక ప్రయోజనం కోసం వాడుతున్న ఈ ప్రక్రియ, తెలంగాణను ‘డిజిటల్ గవర్నెన్స్’లో మరో మెట్టు ఎక్కించనుంది.

# ఫాంటసీ టచ్‌తో వృషకర్మ.. గ్లింప్స్ విడుదల

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా దీని గ్లింప్స్‌ను విడుదల చేశారు. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా కనిపించారు. ఆయనకు జోడీగా మీనాక్షి చౌదరి నటించారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ మరియు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకుడు కార్తీక్ వర్మ దండు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే 'వృషకర్మ'పై సినీప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన గ్లింప్స్ ఆ ఆసక్తిని మరింత పెంచింది. ఈ గ్లింప్స్ చూస్తే సినిమా హారర్ థ్రిల్లర్‌తో పాటు సోషియో ఫాంటసీ అంశాల మేళవింపుగా రూపొందుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. విడుదలైన గ్లింప్స్‌లో మొదటి నుంచే ఒక మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. చీకటి సన్నివేశాలు, భయానకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అర్థం కాని సంఘటనలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర చాలా సీరియస్, ఇంటెన్స్‌గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. భయానక ఘటనల మధ్య జరిగే కథలో ఆయన పాత్ర కీలకంగా ఉండబోతుందని గ్లింప్స్ సూచిస్తోంది. సినిమా కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య సంఘటనలు, వాటి వెనుక ఉన్న శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో ప్రయాణం ప్రధానంగా ఉండొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. హారర్ అంశాలకు తోడు సామాజిక సందేశం కూడా ఉండేలా దర్శకుడు కథను తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి పాత్ర కూడా కథలో ప్రాధాన్యత కలిగి ఉంటుందని సమాచారం. విజువల్స్, టెక్నికల్ వాల్యూస్, మ్యూజిక్ అన్నీ కలిసి ఈ సినిమాను ఒక కొత్త అనుభూతిగా మార్చేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్లింప్స్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. చాలా మంది అభిమానులు ఈసారి నాగ చైతన్య ఖచ్చితంగా ఒక బిగ్ హిట్ అందుకుంటాడు అని కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల విభిన్న కథలతో ముందుకు వస్తున్న నాగ చైతన్య, 'వృషకర్మ'తో మరో కొత్త ప్రయోగం చేయబోతున్నాడని చెప్పొచ్చు. మొత్తానికి, భయానక వాతావరణం, థ్రిల్లింగ్ అంశాలు, ఫాంటసీ టచ్‌తో 'వృషకర్మ' ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌తోనే ఈ సినిమా మీద అంచనాలు భారీగా పెరిగాయి. ఇక పూర్తి కథ ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.




# ఉగాదికి ఉస్తాద్ ఊచకోత

## 19ననే వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్

'ఉస్తాద్ భగత్ సింగ్'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు పవన్ కల్యాణ్ . ఆయన టైటిల్ పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని హరీశ్ శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ఉగాదికి దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అధికారికంగా వెల్లడించారు. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు తెలిపారు. 'ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత' అంటూ కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చి 26న విడుదల చేయాలని భావించారు. అన్ని పనులు పూర్తి కావడంతో వారం ముందుగానే మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. పోలీస్ ఆఫీసర్‌గా పవన్ స్టైలిష్‌గా కనిపించనున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, వీడియోలు మంచి ఆదరణను సొంతం చేసుకున్నాయి.






# వృషకర్మ ఈవెంట్‌లో కిందపడ్డ నాగచైతన్య

## తన కెరీర్‌లోనే బెస్ట్ సినిమా అన్న దర్శకుడు కార్తీక్ దండు

'వృషకర్మ' ఈవెంట్‌లో హీరో నాగచైతన్య పడిపోయారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ఐమ్యాక్స్ పీసీఎక్స్ స్క్రీన్‌లో గురువారం నిర్వహించారు. ఈ వేడుకలో చిత్ర బృందం స్పీచ్ పూర్తయ్యాక మీడియాతో చిట్‌చాట్ కోసం కుర్చీలను వేదికపై తీసుకొచ్చారు. ఓ కుర్చీలో నాగచైతన్య కూర్చోగానే అది ఒక్కసారిగా వంగిపోయింది. దీంతో, చైతన్య వెనక్కిపడిపోయారు. చిత్ర బృందం, అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. చైతన్యకు ఏమైనా దెబ్బ తగిలిందేమోనంటూ కంగారుపడ్డారు. అప్పటికే తేరుకున్న చైతన్య.. పక్కనే ఉన్న దర్శకుడు కార్తీక్ దండు సహాయంతో లేచి మరో కుర్చీలో కూర్చున్నారు. సిబ్బందిపై చైతన్య కాస్త అసహనం వ్యక్తం చేస్తూనే.. వృషకర్మ చిత్రం గురించి మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. విరూపాక్ష'తో టాలీవుడ్‌ను వణికించిన దర్శకుడు కార్తీక్ దండు, ఇప్పుడు నాగచైతన్యతో కలిసి 'వృషకర్మ' అనే భారీ మిథికల్ థ్రిల్లర్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో కార్తీక్ తన సినీ ప్రయాణం, అక్కినేని కుటుంబంతో తనకున్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కార్తిక్ మాట్లాడుతూ.. 'ఏ దర్శకుడికైనా తన హీరోకి కెరీర్ బెస్ట్ సినిమా ఇవ్వాలని ఉంటుంది. నేను అక్కినేని నాగచైతన్యకు తన కెరీర్‌లోనే ది బెస్ట్ సినిమా ఇస్తున్నాను' అని కార్తీక్ దండు ఎంతో కాన్ఫిడెంట్‌గా చెప్పారు. అంతేకాకుండా, 'నాకు సినిమాపై ఇష్టం పెరగడానికి కారణం కింగ్ నాగార్జున గారే. ఆయనే నా మొదటి హీరో. అలాంటిది ఈరోజు ఆయన అబ్బాయితో సినిమా చేయడం, అది కూడా ఇంత పెద్ద స్థాయిలో చేయడం నా అదృష్టం' అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే, ఈ సినిమా విజువల్స్ మిథికల్ ఎలిమెంట్స్ కోసం చిత్ర బృందం గత రెండేళ్లుగా ఎంతో కష్టపడుతోందని, గ్లింప్స్ అనేది కేవలం శాంపిల్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. సుకుమార్ రైటింగ్స్, ÷ఎఅఅ బ్యానర్లపై వస్తున్న ఈ చిత్రం నాగచైతన్యను ముందెన్నడూ చూడని ఒక కొత్త అవతారంలో చూపించబోతోందని కార్తీక్ మాటల ద్వారా అర్థమవుతోంది. దర్శకుడికి హీరోపై ఉన్న ఈ నమ్మకం, అక్కినేని ఫ్యాన్స్‌లో సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది.

# తమిళ అమ్మాయి కొరియా టూర్..

## మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల

మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కినా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.




# బాలయ్య గోపీచంద్ మలినేని పీరియాడిక్ మూవీ షూటింగ్ షురూ!

నందమూరి బాలకృష్ణ మరియు దర్శకుడు గోపీచంద్ మలినేనిల క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా షూటింగ్ ఎట్టకేలకు బుధవారం రాత్రి ప్రారంభమైంది. సతీష్ కిలారు నిర్మాణంలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై అత్యంత భారీ వ్యయంతో రూపొందుతున్న ఈ చిత్రం బాలయ్య కెరీర్‌లో 111వ ప్రాజెక్ట్ కావడం విశేషం. ఈ సినిమా ప్రారంభానికి సంబంధించి సినిమాటోగ్రాఫర్ అరవింద్ ఎస్ కశ్యప్ షూటింగ్ లొకేషన్ నుండి ఒక ఆసక్తికరమైన ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోవడంతో నందమూరి అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. చారిత్రక నేపథ్యంతో సాగే ఈ కథలో బాలకృష్ణ ఒక శక్తివంతమైన మహారాజు పాత్రలో కనిపించబోతున్నారని, ఈ పాత్ర గత చిత్రాల కంటే భిన్నంగా ఉంటుందని సమాచారం. నయనతార కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. గతంలో ఈ కాంబినేషన్‌లో వచ్చిన 'వీరసింహారెడ్డి' భారీ విజయాన్ని అందుకోవడంతో, ఈసారి కూడా బాక్సాఫీస్ వద్ద గర్జన అంతకంటే గట్టిగా ఉంటుందని గోపీచంద్ మలినేని ధీమా వ్యక్తం చేశారు. ఇది చరిత్రలో నిలిచిపోయే చిత్రమని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొనడం సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.






# ఎట్టకేలకు ఓటిటిలోకి ..భర్తమహాశయులకు విజ్ఞప్తి

మాస్ మహారాజ రవితేజ నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి ఓ మాదిరి స్పందన అందుకుంది. అయితే ఈ సినిమా ఇప్పటి వరకు ఓటిటి స్ట్రీమింగ్ మాత్రం కాలేదు. సాధారణంగా థియేటర్ విడుదలైన సినిమాలు 4 నుంచి 6 వారాల్లో ఓటిటిలోకి వస్తాయి. అయితే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలో స్ట్రీమింగ్ కాలేదు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ జీ 5 కొనుగోలు చేసింది. ఆ మధ్య స్ట్రీమింగ్ చేస్తున్నట్టు ప్రకటించారు కానీ అనుకోని కారణాల వలన వాయిదా వేశారు. అనేక మార్లు ఓటీటీ స్ట్రీమింగ్ వాయిదా వేసిన ఈ సినిమా మొత్తానికి ఓటీటీ రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. ఈ సినిమాను ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు తీసుకురాబోతున్నారు. థియేటర్ రిలీజ్‌కు సుమారు 59 రోజుల తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్‌కు రానుండటం గమనార్హం. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎక్కువ క్షి విండోకి మధ్యలో ఎదురైన కొన్ని ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్ర బృందం లేదా ఓటిటి ఎ÷-లాట్‌ఫామ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరి ఈ సారైనా ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తుందో లేదా మరోసారి వాయిదా వేస్తారో మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది. మరి ఓటిటిలో విడుదలైన తర్వాత ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.

# మరోమారు సోనూసూద్ ఉదారత

**- గల్ఫ్‌లో చిక్కుకున్న వారికి వసతి సైకర్యం ఆఫర్**



**ముంబై, మార్చి5( వెలుతురు):**
కరోనా కష్టకాలంలో నటుడు సోనూసూద్ దేశవ్యాప్తంగా ప్రజలను ఎంతగా ఆదుకున్నారో తెలిసిందే! వలస కార్మికులకు అండగా నిలిచారు. ఎంతో మందికి ఉపాధి చూపించారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా తమ ఇళ్లకు చేర్చారు. ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ అండగా నిలుస్తూ.. తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఆయన సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తామని ప్రకటన చేశారు. ఏ దేశస్థులైనా సరే, ఎలాంటి షరతులు లేకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'కష్ట సమయంలో మనసున్న మనిషిగా ముందుకు రావడం ఎంతో అవసరం. సహాయం అవసరమైనవారు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డిటైల్స్‌తో మెసేజ్ చేయండి. మా టీమ్ తక్షణమే స్పందిస్తారు' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. తనను సంప్రదిస్తే వారికి అక్కడే ఉచిత వసతిని సమకూరుస్తానని ప్రకటించారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



**ముంబై,మార్చి5( వెలుతురు):**
ఇరాన్ యుద్ధం కారణంగా బంగారం ధరలు భారీగా పతనం అవుతున్నాయి. రోజురోజుకు తగ్గుతూ ఉన్నాయి. తాజాగా దేశీయ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు భారీగా పడిపోయాయి. గురువారం ఉదయం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.980 తగ్గి.. రూ.1,63,530 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా భారీగానే తగ్గింది. 10 గ్రాములకు రూ.900 తగ్గి.. 1,49,900 పలుకుతోంది. ఇక బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,64,510 రూపాయలు..10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 1,50,800 రూపాయలు..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,23,380 రూపాయలు పలికింది. ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావంతో అంతర్జాతీయ గోల్డ్ మార్కెట్‌లో అనిశ్చితి నెలకొంది. ఫలితంగా దేశీయ మార్కెట్‌లో ధరలు భారీగా పతనం అయ్యాయి. హైదరాబాద్ నగరంలో 24, 22,18 క్యారెట్ల బంగారం ధరలు భారీగా తగ్గాయి. 24 క్యారెట్ బంగారంపై 980 రూపాయలు.. 22 క్యారెట్ బంగారంపై 720 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 780 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,63, 530 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,49, 900 దగ్గర ట్రేడ్ అవుతోంది..10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,22,650 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# గణపతి లొంగిపోతున్నట్లుగా ప్రచారం

**- సొంతూరులోనూ వార్తలపై ప్రజల ఆసక్తి**



**జగిత్యాల,మార్చి5( వెలుతురు):**
మావోయిస్టు అగ్రనేత గణపతి స్వగ్రామం బీర్‌పూర్ బుధవారం రాత్రి టెన్షన్ వాతావరణం నెలకొంది. మావోయిస్టు అగ్రనేత ఢిల్లీలో లొంగిపోతున్నాడని వార్తలు రావడంతో గ్రామంలో ఒకేసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. గ్రామంలోని వృద్ధులు, యువకులు, మహిళలు ఆసక్తితో టీవీల వద్ద కూర్చొని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకున్నారు. ఉపాధ్యాయుడిగా ఉండి ఉద్యమాల్లోకి వెళ్లిన గణపతి ఇప్పుడు ఎలా ఉన్నాడో చూడాలనే ఆత్రుతతో బీర్‌పూర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు. ముప్పాల లక్ష్మన్‌రావ్ అలియాస్ గణపతి లొంగిపోవాలని 2013లో బీర్‌పూర్ గ్రామంలో అప్పటి ఎస్పీ శివకుమార్ ఆధ్వర్యంలో అంతర్మథనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఎస్పీ శివకుమార్ బస చేశారు. వేదికపై గణపతి లొంగిపోవాలని జనస్రవంతిలో కలవాలని ఎస్పీ ఆహ్వానించారు. అయితీఏ సిఎం రేవంత్ బుధవారం ఢిల్లీ వెళ్లడం, హోంమంత్రి అమిత్ షాను క లిసిన సందర్భంలో నక్సల్స్ లొంగుబాటుపై చర్చించారు. ఇటీవల లొంగిన నక్సల్స్ వివరాలు అందించారు. అందులో ప్రముఖులు ఉన్నారు. ఈ క్రమంలో గణపతి కూడా లొంగిపోతాడని, పోలీసుకలు టచ్‌లోకి వచ్చాడని ప్రచారం సాగింది.

# అగ్నిమాపక బిల్లుకు మండలి ఆమోదం

**అమరావతి,మార్చి5( వెలుతురు):**
ఏపీ అసెంబ్లీలో ఆమోదం పొందిన రెండు బిల్లులకు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల సవరణ బిల్లు-2026ని శాసన మండలి ఆమోదించింది. అగ్నిమాపక వ్యవస్థను ఆధునీకీకరణ చేసి మరింత బలోపేతం చేయడం కోసం చట్ట సవరణ చేసింది. అగ్నిమాపక వ్యవస్థలో పలు సంస్కరణలు అమలు చేస్తూ చట్ట సవరణకు శాసన మండలి ఆమోదం తెలిపింది. అగ్నిప్రమాదాల విషయంలో నిర్లక్ష్యం వహించిన యజమానులపై కఠిన జరిమానా విధిస్తామని శాసన మండలి హెచ్చరించింది. ఈ బిల్లులో లోపాలను సవరిస్తూ చట్ట సవరణ చేసింది. ఆంధ్రప్రదేశ్ జన విశ్వాస్ సవరణ బిల్లు 2006-కు శాసన మండలి ఆమోదం తెలిపింది. మారుతున్న కాలానికి అనుగుణంగా సవరణలు చేస్తూ చట్టసవరణకు ఆమోదించింది. వాడుకలో ఉన్న కొన్ని చట్టాలు రద్దు చేసి కొత్త చట్టంలో సవరణలు చేస్తూ శాసన మండలి ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది.

# నంద్యాల జిల్లాలో స్కూళ్లల్లో శక్తి టీమ్ ప్రచారం


**- బాల్యవివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై వివరణ**



**నంద్యాల,మార్చి5( వెలుతురు):**
నంద్యాల జిల్లా వ్యాప్తంగా గురువారం అన్నీ స్కూళ్లలో, కాలేజీల్లో మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది జిల్లా పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల చిన్మయ మిషన్ విద్యాలయ హై స్కూల్ నందు విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి, వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి సవివరంగా వివరించారు. మీ తల్లిదండ్రులకు శక్తి యాప్ గురించి తెలియజేసి వారి సెల్ ఫోన్ లలో రిజిస్టేషన్ చేసుకునేలా చూడాలన్నారు. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించి ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, మహిళలు,చిన్నపిల్లలపై జరిగే నేరాలగురించి అవగాహన కల్పించి వాటికి సంబందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి వివరించారు. ఆపద సమయంలో అమ్మాయిలు శక్తి యాప్ నంబర్ 7993485111 కు ఫోన్ చేసినచో తక్షణమే స్పందిస్తామని శక్తి టీం బృందాలు తెలిపారు. నంద్యాల జిల్లాలో గల వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి శక్తి టీముల పనితీరును వివరించడంతో పాటు అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన 112/100 గురించి తెలిపారు. మీరు బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు మంచి నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించగల సామర్థ్యం కలవారని, ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధ్యాపకులకు తెలిపారు.

# ఉమ్మడి గోదావరిలో ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

**- నేడు రాజమండ్రికి చేరుకోనున్న కిశోర్ మక్వానా**



**రాజమహేంద్రవరం,మార్చి5( వెలుతురు):**
జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా మార్చి 6వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు రానున్నారని కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకుని, ఓఎన్‌జీసీ అతిథి గృహంలో రాత్రి బస చేస్తారు. శనివారం ఉదయం 11:00 గంటలకు తూర్పు గోదావరి జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక అభివృద్ధి మరియు రక్షణాత్మక చర్యలపై కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ మరియు ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం ధవళేశ్వరం వర్క్‌షాప్‌లో, ఓఎన్‌జీసీ ప్రాంగణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మరియు ఓ ఎన్ జి సి అధికారుల సమావేశంలో పాల్గొంటారు. తదుపరి వివిధ అధికారిక సమావేశాలు నిర్వహించి, దిండి (రాజోలు) ప్రాంతంలోని సామాజిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అక్కడే రాత్రి విశ్రాంతి తీసుకుంటారు. ఆదివారం ఉదయం 11:00 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం ఎక్కడ నుంచి బయలుదేరి విజయవాడ చేరుకుని, విమానాశ్రయం నుండి ఎయిర్ ఇండియా విమానం ద్వారా న్యూ ఢిల్లీకి వెళతారు. జిల్లా స్థాయి అధికారులతో మార్చి 7వ శనివారం ఉదయం జరిగే సమీక్షా సమావేశం స్థానిక కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని, అధికారులు ఉదయం 10.30 గంటలకి సంబంధిత నివేదికలతో సమావేశం కు హాజరు కావాలని, జిల్లాలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, అమలులో ఉన్న పథకాలు, సమస్యల పరిష్కారం మరియు రక్షణాత్మక చర్యల అమలుపై సమగ్రంగా సమిక్ష నిర్వహించనున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎస్.కె. జియాఉద్దీన్ తెలిపారు.

# హైదరాబాద్‌లో మరో రియల్ మోసం

**- ప్లాట్ల పేరుతో జనానికి కుచ్చుటోపీ**




**హైదరాబాద్,మార్చి5( వెలుతురు):**
హైదరాబాద్ లో మరో రియల్ ఎస్టేట్ మోసం వెలుగులోకి వచ్చింది. అపార్ట్‌మెంట్ల నిర్మాణం పేరుతో వందల కోట్ల రూపాయలకు కుచ్చుటోపీ పెట్టింది త్రిపురా కన్స్టక్షన్స్. దీంతో పోలీసులు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పసుపులేటి సుధాకర్ అతని భార్యను అరెస్ట్ చేశారు . మరోవైపు సుధాకర్ కూతురు అల్లుడు పరారీలో ఉన్నారు. నెల్లూరు జిల్లా కావలకు చెందిన పసుపులేటి సుధాకర్ ఐదవ తరగతి వరకే చదువుకున్నాడు. భవన నిర్మాణ కార్మికుడిగా సెంట్రింగ్ మేస్త్రిగా పని చేశాడు. నెల్లూరులో బతకలేక తెలంగాణకు మకాం మార్చాడు. ఇళ్ల నిర్మాణంలో కిటుకులు నేర్చుకున్నాడు. అంచలంచలుగా ఎదిగాడు. త్రిపురా కన్స్టక్షన్స్ కంపెనీ పెట్టాడు. కోట్ల రూపాయలు కళ్ళరా చూశడు. కావలిలో 100 ఎకరాలకు పైగా భూములు కొనుగోలు చేశాడు. డబ్బుకు కొదువ లేదు. కాబట్టి పొలిటీషియన్ కావాలనుకున్నాడు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల్లో పోటీకి చకచక పావులు కదిపాడు. 2019లో జనసేనలో చేరిన సుధాకర్ కావలి నియోజక వర్గం నుంచి పోటీ చేశాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన గెలవలేకపోయాడు. తిరిగి హైదరాబాద్ కు చేరుకొని కొద్ది రోజులు బీజేపీలో చేరాడు. తర్వాత కోట్ల రూపాయలు ఫండింగ్ చేస్తానంటూ టీడీపీ, వైసీపీ ముఖ్యనేతలతో లాబీయింగ్ చేశాడు. కానీ అవేవి పని చేయలేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగితే డిపాజిట్ కూడా రాలేదు. 2019, 2024 ఎన్నికల్లో దాదాపు 150 కోట్ల రూపాయలు ఖర్చు చేశాడు సుధాకర్. అప్పటివరకు తాను సంపాదించిన దానితో పాటు ప్లాట్ల పేరుతో జనం నుంచి వసూలు చేసిన డబ్బును కూడా ఎన్నికలలో ఖర్చు పెట్టేసాడు. దీనితో ఇంకేముంది జనం ముందు దోషిగా నిలబడ్డాడు. పసుపులేటి సుధాకర్ పై గతంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ నయీంకి బినామిగా పని చేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అలాగే కొందరు ప్రముఖ రాజకీయ నేతలతో సన్నిహిత సంబంధాలను అడ్డం పెట్టుకొని త్రిపురా కన్స్టక్షన్స్ కంపెనీని ఏర్పాటు చేశాడు. అయితే ప్లాట్ల విక్రయాల్లో జనం నెత్తిన కుచ్చుటేపి పెట్టేసాడు. దీంతో లబోదిబో అంటున్నారు బాధితులు.


# తెలంగాణలో వాతావరణ మార్పులు

**- మూడో వారంలో పిడుగులతో కూడిన వర్షాలు**



**హైదరాబాద్,మార్చి5( వెలుతురు):**
తెలంగాణలో మార్చి నెల చివరలో అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వెదర్ మ్యాన్ వెల్లడించారు. ఈ నెల మధ్యలో అంటే 18, 19 తర్వాత ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. అయితే అప్పటివరకు ఎండలు ఇదేస్థాయిలో కొనసాగుతాయని వెదర్ మ్యాన్ చెప్పారు. ఈస్ట్ తెలంగాణ జిల్లాల్లో ఏకంగా 39 నుంచి 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. హైదరాబాద్‌లో 36 నుంచి 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించారు.

# నేటి నుంచి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక




**హైదరాబాద్,మార్చి5( వెలుతురు):**
'ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 6 నుంచి 15 వరకు పది రోజులపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. నేటి నుంచి ఈ డ్రైవ్ కొనసాగనుంది. గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు, పరిశుభ్రత, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కుమార్ బుధవారం ఉత్వర్వులు జారీ చేశారు. పది రోజుల కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ సెల్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ పురోగతి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. '6న ఉమ్మడి జిల్లా స్థాయిలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. మంచి పనితీరు కనబర్చిన కార్యాలయాలు, సంస్థలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పత్రాలు అందించాలని' ఉత్తర్వులో ఆయన వెల్లడించారు.

# ఆశా కార్యకర్తల చలో విజయవాడ

**- ధర్నాచౌక్ వద్ద ఆందోళన**

**విజయవాడ,మార్చి5( వెలుతురు):**
తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్ల 'ఛలో విజయవాడ' కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద ప్రారంభమైంది. విజయవాడకు చేరుకోకుండా అనేక చోట్ల ఆశాలను అడ్డుకున్నప్పటికీ వెనుకడుగు వేయకుండా చలో విజయవాడ కార్యక్రమానికి ఆశా వర్కర్లు భారీగా తరలివచ్చారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అన్ని రకాల సెలవులు కల్పించాలని, ప్రభుత్వమే ఆశాలను నియమించాలని, నాణ్యమైన మొబైల్ ఫోన్లు, యూనిఫోమ్స్ ఇవ్వాలని, పెరుగుతున్న జనాభా అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, రూ.10 గ్రూపు ఇన్సూరెన్స్ కల్పించాలని, తదితర నినాదాలతో ధర్నా చౌక్ దద్దరిల్లింది.

# శాసనమండలిలో మరోమారు గందరగోళం

**- అచ్చన్నాయుడు క్షమాపణలకు వైసిపి డిమాండ్**

**- గత వైసిపి లడ్డూ కల్తీ నివేదికలు తొక్కిపెట్టిందన్న ఆనం**

**- గందరగోళం మధ్యే సభను వాయిదా వేసిన ఛైర్మన్**



**అమరావతి,మార్చి5( వెలుతురు):**
తీవ్ర గందరోగళం మధ్య శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది. సభను వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషెన్ రాజు ప్రకటించారు. శాసనమండలిలో మరోసారి గందరగోళం నెలకొంది. తిరుమల నెయ్యి కల్తీ అంశంపై లఘు చర్చ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ అంశంపై వివరణ ఇస్తుండగా వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. మంత్రి వివరణ సమయంలోనే మతాల ప్రస్తావన చేసిన అచ్చెన్నాయుడిని మంత్రి పదవి నుంచి తొలగించాలని వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. వైసీపీ సభ్యులు ఛైర్మన్ పోడియం పైకి ఎక్కి నిరసన చేయడంతో సభను కొద్ది సేపు వాయిదా వేశారు ఛైర్మన్. బుధవారం ఛైర్మన్‌పై అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులపై వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ సభ్యుడు అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. అప్పిరెడ్డి డిమాండ్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ ఆదేశాలు ఇచ్చారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను ఛైర్మన్‌ను ఉద్దేశించి నిన్న చేసిన వ్యాఖ్యలపై వెంటనే వివరణ ఇచ్చానని మంత్రి చెప్పారు. 'పోస్టులు పెట్టేది వాళ్లే, ప్రస్తావించేది వాళ్లే' అని వైసీపీ సభ్యులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అయితే, నిన్న వైసీపీ అధినేత జగన్ క్రిస్టియన్ అని తాను చేసిన వ్యాఖ్యలపై ఇంతవరకు సమాధానం లేదని, ఆ వ్యాఖ్యలకు తాను ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని మంత్రి స్పష్టం చేశారు. అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ సభ్యులు ఛైర్మన్ పోడియంను చుట్టుముట్టారు. నిరసన మధ్యనే లడ్డూ అంశంపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరణ ఇచ్చారు. తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని నివేదికలన్నీ చెబుతున్నా.. వైకాపా సభ్యులు దుష్ప్రచారాలు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. తిరుమల లడ్డూపై స్టేట్‌మెంట్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వైకాపా సభ్యులు నినాదాలు చేశారు. గందరగోళ పరిస్థితి తలెత్తడంతో మండలి ఛైర్మన్ మోషేను రాజు సభను శుక్రవారానికి వాయిదా వేశారు. 'జగన్ నాయకత్వంలో నివేదికలను తొక్కిపెట్టిన విషయం అందరికీ తెలుసు. టెండర్లన్నీ మార్చి నిబంధనలను తుంగలో తొక్కారు. తమకు అనుకూలంగా నిబంధనలను మార్చుకున్నారు. కల్తీ జరగడం వాస్తవమేనని వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఒప్పుకొన్నారు కదా. ఆనాటి తితిదే ఛైర్మన్లే ఒప్పుకొన్నప్పటికీ.. వైకాపా నేతలు మాత్రం ఒప్పుకోవడం లేదు. వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది' అని ఆనం అన్నారు. అయినప్పటికీ వైసీపీ నిరసనలు కొనసాగడంతో ఛైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు. అనంతరం కూడా సభ ఆర్డర్‌లో లేకపోవడంతో నేటికి వాయిదా వేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com